


www.tharanam.net

# తరణం
THARANAM
POSTAL REG-NUMBER CDP/035/2023-2025
RNI NO APTEL/2016/69526

**తరణం శుభమస్తు**
**శనివారం** ఏప్రిల్ 06, 2024
శ్రీ శోభకృత్ నామ సంవత్సరంఉత్తరాయణం - శిశిర ఋతువుఫాల్గుణ మాసం - బహళ పక్షంతిథి:ద్వాదశి ఉ7.37 వరకు తదుపరి త్రయోదశి తె5.12వరకువారం:శనివారం(స్థిరవాసరే) నక్షత్రం:శతభిషం మ1.29 వరకుయోగం:శుక్లం రా12.53 వరకు కరణం:తైతుల ఉ7.37 వరకు తదుపరి గరజి సా6.24 వరకుఆ తదుపరి వణిజ తె5.12వరకువర్జ్యం:రా7.27 - 8.56దుర్ముహూర్తము:ఉ5.55 - 7.33అమృతకాలం:ఉ6.45 - 8.14 మరల తె4.23 - 5.53రాహుకాలం:ఉ9.00 - 10.30యమగండ/కేతుకాలం:మ1.30 - 3.00 సర్వేజనా సుఖినో భవంతు -శుభమస్తు
వి మల్లికార్జున స్వామి

సంపుటి : 08 సంచిక : 186 వైఎస్ఆర్/కడప శనివారం 06 ఏప్రిల్ 2024 ఎడిటర్.. నీలం ఆంజనేయ రెడ్డి పేజీలు :08 వెల: రూ. 4.00
Vol : 08 Issue : 186 YSR/KADAPA Saturday, 06 April 2024 Editor. Neelam .Anjaneya Reddy Pages:08 Rs. 4.00

# వర్క్.. వెల్త్.. వెల్ఫేర్.. కాంగ్రెస్ మేనిఫెస్టో విడుదల




దిల్లీ: ఏప్రిల్ 05 (తరణం బ్యూరో)సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ప్రధాన ప్రతిపక్షమైన కాంగ్రెస్ మేనిఫెస్టోను విడుదల చేసింది. పార్టీ జాతీయ అధ్యక్షుడు ఖర్గే, ముఖ్య నేతలు సోనియా, రాహుల్ తదితరులు 'న్యాయ్‌పత్ర' పేరుతో దిల్లీలో మేనిఫెస్టోను ప్రకటించారు.ఉద్యోగాల కల్పన, సంపద సృష్టి, సంక్షేమ సూత్రాలపై దీనిని రూపొందించినట్లు మేనిఫెస్టో కమిటీ ఛైర్మన్ చిదంబరం వివరించారు. గత పదేళ్లుగా ప్రజలకు ఎలాంటి న్యాయం జరగలేదని, అన్నిరంగాల్లో విధ్వంసం జరిగిందని ఆయన అన్నారు. అధికారంలోకి రాగానే పేదల జీవితాల్లో వెలుగులు తీసుకొస్తామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా పార్టీ అధ్యక్షుడు ఖర్గే మాట్లాడారు. ''మా మేనిఫెస్టోను పేదలకు అంకితం చేస్తున్నాం. దేశ రాజకీయ చరిత్రలో న్యాయ పత్రాలుగా దీనిని ప్రజలు గుర్తుంచుకుంటారు. రాహుల్ గాంధీ చేపట్టిన 'భారత్ జోడో న్యాయ్ యాత్ర'లో అందిస్తామన్న ఐదు న్యాయాలు, 25 గ్యారంటీలు దీనిలో ఉన్నాయి. 'యువ న్యాయ్' కింద ప్రతి విద్యావంతుడికి అప్రెంటీస్‌గా పనిచేసే అవకాశం కల్పిస్తాం. దీని కోసం ఒక్కొక్కరిపై రూ.లక్ష వెచ్చిస్తాం. 'మహిళా న్యాయ్' కింద పేద ఇంటి ఆడవారికి ఏటా రూ.లక్ష సాయం చేస్తాం. 'కిసాన్ న్యాయ్' కింద రైతులకు రుణమాఫీ, ఎంఎస్‌పీ చట్టాలకు హామీ ఇస్తున్నాం. 'శ్రామిక్ న్యాయ్' కింద ఉపాధి హామీ పథకంలో కనీసం రూ.400 వేతనం ఇస్తాం. 'హిస్సేదార్ న్యాయ్'లో సామాజిక, ఆర్థిక సమానతల కోసం జాతీయ జనగణన చేపడతాం. ఇది ఎవరికీ వ్యతిరేకంగా కాదు. కేవలం ప్రజల స్థితిగతులపై అవగాహన కోసమే చేపడుతున్నాం. రాష్ట్రాలకు అందాల్సిన నిధులను ఇస్తాం. 'రక్షా న్యాయ్' కింద విదేశీ వ్యవహారాల్లో కూడా మార్పులు తీసుకొస్తాం. మేం చేయగలిగిన అంశాలనే మేనిఫెస్టోలో చేర్చాం''''మోదీ హయాంలో ఒక్కటైనా పెద్ద ఫ్యాక్టరీ ఏర్పాటు చేసి ఉద్యోగాలు ఇచ్చారా..? కేవలం తిట్లు తప్పితే ఆయన పాలనలో మరేమీ వినలేదు. విపక్ష నేతలను జైళ్లలో పెడుతున్నారు. ఎన్నికల్లో అందరికీ సమాన అవకాశాలు కల్పించడంలేదు. మా పార్టీపై రూ.3,500 కోట్ల జరిమానాలు విధించారు. నేడు మాపై జరిగినవి.. రేపు మీడియాపై జరగవచ్చు. దేశ ప్రజాస్వామ్యాన్ని బతికించేందుకు ప్రజలు ఏకమై పోరాడి మోదీని గద్దె దించాలి. కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి పార్టీ హామీలును వారి వద్దకు చేర్చాలి. అవినీతిపరులను పార్టీలో చేర్చుకొని భాజపా మమ్మల్ని నిందిస్తోంది. ప్రధాని ఇప్పటి వరకు భయపడి మణిపుర్ వెళ్లలేదు.. మా నేత రాహుల్ అక్కడికి వెళ్లారు. భయపడే నేత దేశానికి మంచి చేయలేరు'' అని ఖర్గే పేర్కొన్నారు.23 కోట్ల మందిని పేదరికం నుంచి బయటకు తెస్తాం: చిదంబరంవర్కింగ్ కమిటీలో పూర్తిస్థాయిలో చర్చించి మేనిఫెస్టోను తయారు చేసినట్లు పార్టీ నేత, దీని కమిటీ ఛైర్మన్ పి.చిదంబరం తెలిపారు. గత పదేళ్లలో అన్ని రకాల న్యాయాలు ప్రజలకు అందలేదని ఆయన విమర్శించారు. ప్రభుత్వ సంస్థలను పనిచేయనీయకపోవడం, బలహీన వర్గాల అణచివేత కొనసాగుతోందన్నారు. పార్లమెంట్ వ్యవస్థను కూడా బలహీనపర్చారని ఆరోపించారు. గత పదేళ్లలో దేశానికి జరిగిన నష్టాన్ని పూడ్చేలా మేనిఫెస్టోను సిద్ధం చేసినట్లు తెలిపారు. 'వర్క్, వెల్త్, వెల్ఫేర్'(ఉద్యోగాలు, సంపద, సంక్షేమం)ను ప్రజలకు అందిస్తామన్నారు. యూపీఏ తొలి విడత పాలనలో 8.5 శాతం వృద్ధి సాధించామని తెలిపారు. గత పదేళ్లలో దేశం 5.9 శాతం మాత్రమే వృద్ధి సాధించిందని గుర్తు చేశారు. యూపీఏ ప్రభుత్వం 24 కోట్ల మందిని పేదరికం నుంచి బయటకు తెచ్చిందని.. 2024లో అధికారం చేపట్టాక మరో 23 కోట్ల మందికి పేదరికం నుంచి విముక్తి కల్పిస్తామని చిదంబరం పేర్కొన్నారు.కాంగ్రెస్ పూర్తి మేనిఫెస్టో కోసం క్లిక్ చేయండిమరికొన్ని కీలక హామీలు..అగ్నిపథ్ పథకం రద్దుజమ్ము కశ్మీర్‌కు రాష్ట్ర హోదారైట్ టూ అప్రెంటీస్ చట్టంమహాలక్ష్మి పథకం కింద పేద మహిళకు ఏటా రూ.లక్ష సాయంప్రభుత్వ ఉద్యోగాల పరీక్ష ఫీజుల రద్దుమార్చి 15 నాటికి ఉన్న విద్యా రుణాల మొత్తం రద్దు చేస్తాం. ఆ సొమ్మును ప్రభుత్వమే బ్యాంకులకు చెల్లిస్తుందిమైనార్టీలకు వస్త్రధారణ, ఆహారం, భాష, పర్సనల్ లాను ఎంచుకొనే హక్కు ఇస్తాంతప్పుడు వార్తల నియంత్రణకు 1978 నాటి ప్రెస్ కౌన్సిల్ ఇండియా చట్టాన్ని సవరిస్తాం

# అచ్చెన్నాయుడు, అయ్యన్నపాత్రుడికి ఈసీ నోటీసులు



విజయవాడ: ఏప్రిల్ 05 (తరణం బ్యూరో)టీడీపీ నేతలు అచ్చెన్నాయుడు, అయ్యన్నపాత్రుడికి రాష్ట్ర ఎన్నికల కమిషన్ నోటీసులు జారీ చేసింది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై అచ్చెన్నాయుడు, అయ్యన్నపాత్రుడు తప్పుడు ఆరోపణలు చేశారు.ట్విట్టర్, ఫేస్ బుక్ ద్వారా తప్పుడు ఆరోపణలు చేసిన టీడీపీ నేతలపై వైఎస్సార్ కాంగ్రెస్ ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి ఈసీకి ఫిర్యాదు చేశారు. కోడ్ ఉల్లంఘనపై వివరణ కోరుతూ అయ్యన్నపాత్రుడు, అచ్చెన్నాయుడికి సీఈఓ ముఖేష్‌కుమార్ మీనా నోటీసులు ఇచ్చారు.కాగా, టీడీపీ అధినేత చంద్రబాబుకు కూడా రాష్ట్ర ఎన్నికల సంఘం నోటీసులు జారీ చేసిన సంగతి తెలిసిందే. మార్చి 31న ఎ[illegible]మ్మిగనూరు సభలో చంద్రబాబు చేసిన అనుచిత వ్యాఖ్యలపై వివరణ ఇవ్వాలని ఈసీ ఆదేశించింది. చంద్రబాబు ఎన్నికల కోడ్ నియమావళిని ఉల్లంఘించారని అందిన ఫిర్యాదుతో ఈసీ నోటీసులు ఇచ్చింది. 48 గంటల్లోగా అఫిడవిట్ రూపంలో వివరణ ఇవ్వాలని ఈసీ పేర్కొంది.

# హంతకులు చట్టసభలకు వెళ్లకూడదనే కడప నుంచి పోటీ:

## షర్మిల



కాశినాయన: ఏప్రిల్ 04 (తరణం బ్యూరో) ఏపీ అభివృద్ధి చెందాలన్నా.. హత్యా రాజకీయాలకు స్వస్తి పలకాలన్నా జగనన్నను ఓడించాలని ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల పిలుపునిచ్చారు.మాజీ మంత్రి వివేకా హత్య కేసులో నిందితుడిగా ఉన్న వ్యక్తికే మళ్లీ వైకాపా టికెట్ ఇచ్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. హంతకులను కాపాడుకునేందుకే సీఎం పదవిని జగన్ వాడుకుంటున్నారని విమర్శించారు. వైఎస్ఆర్ జిల్లా కాశినాయన మండలం అమగంపల్లిలో బస్సు యాత్రను ఆమె ప్రారంభించారు. వివేకానందరెడ్డి కుమార్తె సునీత, కాంగ్రెస్ ముఖ్యనేతలు పాల్గొన్నారు.బస్సు యాత్ర సందర్భంగా షర్మిల మాట్లాడుతూ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఐదేళ్లు సీఎంగా ఉన్నారని.. కేంద్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వ సహకారంతో ఎన్నో అద్భుత పథకాలను తీసుకొచ్చారన్నారు. రుణమాఫీ, ఫీజు రీయింబర్స్‌మెంట్, జలయజ్ఞం, ఆరోగ్యశ్రీ వంటి ఎన్నో కార్యక్రమాలను అమలు చేశారని చెప్పారు. ప్రత్యేకహోదా తీసుకొస్తానని ప్రతిపక్ష నేతగా ఉన్నప్పుడు చెప్పిన జగన్.. అధికారంలోకి వచ్చాక భాజపాకు తాకట్టు పెట్టారని ఆక్షేపించారు. 'హోదా' వచ్చి ఉంటే రాష్ట్రానికి పరిశ్రమలు వచ్చి ఉండేవి. రాజధాని లేదు.. పోలవరం పూర్తికాలేదు.. రాష్ట్రంలో ఎలాంటి అభివృద్ధీ జరగలేదన్నారు. కడపలో స్టీల్ ప్లాంట్‌పై ఒక్క అడుగూ ముందుకు పడలేదని.. వైఎస్ఆర్ ఉండి ఉంటే అది పూర్తయ్యేదని చెప్పారు. ప్రజల భవిష్యత్ బావుండాలంటే కాంగ్రెస్ అధికారంలోకి రావాలన్నారు.''కడప పార్లమెంట్ స్థానం నుంచి నేను పోటీ చేయడానికి కారణం.. వివేకాను హత్య చేయించిన వారికే మళ్లీ ఎంపీ టికెట్ ఇవ్వడం. హంతకులను కాపాడేందుకు అధికారాన్ని వాడుతున్నారు. ఇది దుర్మార్గం కాదా? హంతకులు చట్టసభలకు వెళ్లకూడదు. అందుకే ఈ నిర్ణయం తీసుకున్నా. ఒక వైపు రాజశేఖర్‌రెడ్డి బిడ్డ.. మరోవైపు వివేకాను హత్య చేయించిన అవినాష్ ఉన్నారు. ధర్మం కోసం ఒకవైపు నేను.. మరోవైపు డబ్బుతో అధికారాన్ని కొందామనుకునే వ్యక్తి. ఎవర్ని గెలిపించాలనేది ప్రజలే నిర్ణయించాలి'' అని షర్మిల అన్నారు.అవినాష్‌రెడ్డిని ఓడించాలి: సునీతఎంపీగా పోటీ చేస్తున్న వైఎస్ షర్మిలను ప్రజలంతా దీవించాలని వివేకా కుమార్తె సునీత కోరారు. తన తండ్రిని చంపిన వాళ్లకు, షర్మిలకు మధ్య పోటీ జరుగుతోందన్నారు. ఆమెను ఎంపీగా చేయాలనేది వివేకా చివరి కోరికని.. దాన్ని నెరవేర్చాలన్నారు. అవినాష్‌రెడ్డిని ఓడించాలని ఆమె పిలుపునిచ్చారు.కాంగ్రెస్‌లో చేరిన కిల్లి కృపారాణిఇటీవల వైకాపాకు రాజీనామా చేసిన కేంద్ర మాజీ మంత్రి కిల్లి కృపారాణి, ఆమె భర్త రామ్మోహన్‌రావు కాంగ్రెస్‌లో చేరారు. వారికి పార్టీ కండువా వేసి షర్మిల పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ జగన్, వైకాపా కోసం ఎంతో కష్టపడ్డానన్నారు. ఉత్తరాంధ్రలో పార్టీని నిలబెట్టానని.. అలాంటి తనను పక్కన పెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. ''మాకు వైఎస్ఆర్ దేవుడు. కాంగ్రెస్ అధికారంలో ఉంటేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది. షర్మిలలో వైఎస్ఆర్‌ను చూస్తున్నాం. ఆమె నాయకత్వంలో రాష్ట్రంలో పార్టీ అధికారంలోకి వస్తుంది. జగన్ ఒక నియంత.. ఆయన్ను గద్దె దించాలి. కడప ఎంపీగా షర్మిలకు అవకాశం కల్పించాలి'' అని కృపారాణి అన్నారు

# పింఛన్లు డోర్ డెలివరీ చేయొద్దని ఈసీ ఎక్కడా చెప్పలేదు:

## చంద్రబాబు



నల్లజర్ల: ఏప్రిల్ 05 (తరణం బ్యూరో)రాష్ట్రంలో పింఛనుదారుల మరణాలు ప్రభుత్వ హత్యలేనని తెదేపా అధినేత చంద్రబాబు అన్నారు. జగన్ తక్షణమే సీఎం పదవి నుంచి తప్పుకోవాలని డిమాండ్ చేశారు.తండ్రి చనిపోతే రాజకీయ లబ్ధి కోసం ప్రయత్నించారని.. బాబాయ్‌ను చంపేసి మళ్లీ దండేసి సానుభూతి పొందారని వ్యాఖ్యానించారు. వైకాపా నేతలు శవరాజకీయాలను మానుకోవాలని హితవు పలికారు. గోపాలపురం నియోజకవర్గంలోని నల్లజర్లలో నిర్వహించిన మీడియా సమావేశంలో చంద్రబాబు మాట్లాడారు. పింఛన్ల విషయంలో ప్రజలను ఇబ్బంది పెట్టి వారికి తప్పుడు సమాచారం ఇవ్వడం దారుణమన్నారు. వాలంటీర్ వ్యవస్థను తామూ కొనసాగిస్తామని పునరుద్ఘాటించారు.

''పింఛన్లపై జరుగుతున్న కుట్రలో అధికారులు భాగస్వాములు కావడం దుర్మార్గం. ఓడిపోతామని తెలిసే రూ.13వేల కోట్లు కాంట్రాక్టర్లకు దోచిపెట్టారు. పింఛన్లు డోర్ డెలివరీ చేయొద్దని ఈసీ ఎక్కడా చెప్పలేదు. నగదును ముందుగానే డ్రా చేసి పెట్టుకోవాలి కదా! వాలంటీర్లను ఎన్నికల కోసం ఉపయోగించుకోవాలని ఈ పన్నాగం పన్నారు. మీ స్వార్థం కోసం ఇబ్బంది పెడతారా? వారిపై కేసులు పెడితే ఉద్యోగాలు ఎలా వస్తాయి? మీ గెలుపు కోసం వాలంటీర్లను బలి పశువులను చేస్తారా?'' అని చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు

# ప్రభుత్వ బాండ్లలో పెట్టుబడులు ఇక సులువు...

## రిటైల్ ఇన్వెస్టర్ల కోసం కొత్త యాప్



ముంబయి: ఏప్రిల్ 05 (తరణం బ్యూరో)ప్రభుత్వ బాండ్లు లేదా సెక్యూరిటీల్లో పెట్టుబడులు పెట్టడం మరింత సులువు కానుంది. రిటైల్ ఇన్వెస్టర్ల కోసం కొత్తగా ఓ మొబైల్ యాప్ అందుబాటులోకి రాబోతోంది.రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ) త్వరలో దీన్ని తీసుకురాబోతోంది. ప్రభుత్వ సెక్యూరిటీల్లో పెట్టుబడుల కోసం ఆర్‌బీఐ రిటైల్ డైరెక్ట్ స్కీమ్‌ను 2021 నవంబర్‌లో ప్రారంభించింది. ఆర్‌బీఐ డైరెక్ట్ పోర్టల్ ద్వారా ప్రస్తుతం ప్రైమరీ, సెకండరీ మార్కెట్ ప్రభుత్వ సెక్యూరిటీల్లో మదుపు చేయొచ్చు. రిటైల్ ఇన్వెస్టర్లు వేలంలో ఈ సెక్యూరిటీలను అమ్మడం/కొనడం చేయొచ్చు.ప్రభుత్వ సెక్యూరిటీల్లో పెట్టుబడులను మరింత సులభతరం చేయాలన్న ఉద్దేశంలో రిటైల్ డైరెక్ట్ పోర్టల్‌కు సంబంధించిన మొబైల్ అప్లికేషన్‌ను తీసుకురానున్నట్లు ఆర్‌బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ వెల్లడించారు. పరపతి విధాన నిర్ణయాల వెల్లడి సందర్భంగా ఈ విషయాన్ని తెలియజేశారు. యాప్ సిద్ధమవుతోందని, త్వరలోనే అందుబాటులోకి రానుందని చెప్పారు. ప్రభుత్వం 2024-25 ఆర్థిక సంవత్సరంలో మార్కెట్ నుంచి రూ.14.13 లక్షల కోట్లు సమీకరించాలని లక్ష్యంగా పెట్టుకుంది. అందులో తొలి అర్ధభాగంలోనే రూ.7.5 లక్షల కోట్లు సేకరించాలనుకుంటోంది.ఏడోసారీ వడ్డీరేట్లు యథాతథంమరోవైపు సెంట్రల్ బ్యాంక్ డిజిటల్ కరెన్సీ వినియోగాన్ని మరింత విస్తృత పరచాలన్న ఉద్దేశంతో ఆర్‌బీఐ మరో నిర్ణయం తీసుకుంది. నాన్ బ్యాంక్ పేమెంట్ సిస్టమ్ ఆపరేటర్లు డిజిటల్ కరెన్సీ వాలెట్‌ను అందించే సదుపాయం తీసుకొస్తోంది. ప్రస్తుతం రిటైల్, హోల్‌సేల్ విభాగంలో బ్యాంకులు పైలట్ ప్రాజెక్టుగా ఈ సేవలను అందిస్తున్నాయి. సీబీడీసీ- రిటైల్ వినియోగాన్ని మరింత పెంచాలన్న ఉద్దేశంతో నాన్ బ్యాంక్ పేమెంట్ సిస్టమ్ ఆపరేటర్లు కూడా సీబీడీసీ వాలెట్లను అందించనున్నాయని శక్తికాంత దాస్ తెలిపారు. ఇందుకు అవసరమైన మార్పులు చేయబోతున్నట్లు చెప్పారు.

# చంద్రబాబుకు నిరసన సెగ.. టీడీపీ శ్రేణుల ఆందోళన



తూర్పుగోదావరి: ఏప్రిల్ 05 (తరణం బ్యూరో)ఏపీ టీడీపీ రాజకీయ కూటమి సీట్ల పంచాయితీపై ఇంకా నిరసనలు కొనసాగుతూనే ఉన్నాయి. ఈ క్రమంలోనే టీడీపీ అధినేత చంద్రబాబుకు తాజాగా నిరసన సెగ తగిలింది.చంద్రబాబు ఎదుటే పార్టీ కోసం కష్టపడిన వారిని సీటు ఇవ్వాలని టీడీపీ శ్రేణులు నినాదాలు చేశారు.కాగా, నల్లజర్ల పర్యటనలో భాగంగా చంద్రబాబుకు నిరసన సెగ తగిలింది. కూటమిలో టికెట్ల కేటాయింపుపై టీడీపీ శ్రేణులు భగుమంటున్నాయి. నల్లజర్లలో చంద్రబాబు బస చేసిన ప్రాంతంలో పోలవరం టికెట్ టీడీపీకే కేటాయించాలంటూ పార్టీ నేతలు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా పార్టీలో కష్టపడిన వారికి మాత్రమే టికెట్ కేటాయించాలని నినాదాలు చేశారు. బోరగం శ్రీనివాస్‌కి టికెట్ కేటాయించాలని ఆయన వర్గీయులు ఆందోళనకు దిగారు. తక్షణమే పోలవరం అభ్యర్థిని మార్చాలని నినాదాలు చేశారు.

06.04_Thur-Tharanam 1-8.qxd 4/5/2024 8:16 PM Page 2



# అరాచక పాలనకి రోజులు దగ్గర పడ్డాయి..

## 3,5, డివిజన్ నుంచి భారీగా టీడీపీ లో చేరికలు..

### టిడిపి కండువా కప్పి ఆహ్వానం పలికిన మాజీమంత్రి నారాయణ



నెల్లూరు ఏప్రిల్ 5(తరణం బ్యూరో )గత ఐదేళ్ళుగా వైకాపా అరాచక పాలన సాగిందని, ఆ పాలనకు రోజులు దగ్గర పడ్డాయని నెల్లూరు నగర ఎమ్మెల్యే అభ్యర్థి పొంగూరు నారాయణ పేర్కొన్నారు. నెల్లూరులోని సత్యనారాయణ పురంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన సమక్షంలో 3,5 డివిజన్ లకు చెందిన పలువురు టిడిపిలో చేరారు.నెల్లూరులోని సత్యనారాయణపురం ప్రాంతంలో నారాయణ విద్యాసంస్థల జీఎం వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి అధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నగర అభ్యర్థి పొంగూరు నారాయణ,వారి కుమార్తె సిందూర పాల్గొన్నారు. 3.5 డివిజన్ లకు చెందిన పలువురు టిడిపిలో చేరారు. వారికి నారాయణ, సిందూర కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ... పార్టీలో చేరిన వారందరికీ సముచిత స్థానం ఉంటుందని తెలిపారు. రాష్ట్రాన్ని అభివృద్ధి చేసే సత్తా ఒక్క చంద్రబాబుకే ఉందన్నారు. యువత భవిష్యత్తుకు చంద్రబాబు గ్యారెంటీ అని నారాయణ వివరించారు. ఇంకా మరికొందరు మాట్లాడారు.ఈకార్యక్రమంలో ఉప మేయర్ రూప్ కుమార్ యాదవ్,మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ తాళ్ళపాక అనూరాధ, నాయకులు మదు. విజేత రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ బాలా త్రిపుర సుందరి అమ్మవారికి ప్రత్యేక పూజలు



నెల్లూరు ఏప్రిల్ 5(తరణం బ్యూరో )సైదాపురంలో కొలువై ఉన్న శ్రీ బాలా త్రిపుర సుందరీదేవి అమ్మవారి ఆలయంలో శుక్రవారం రాహుకాల పూజలు జరిగాయి. ఈ పూజా కార్యక్రమాల్లో మహిళలు విరివిగా పాల్గొని అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.ఉభయ దాతలుగా శిరీషా నాయుడు, చిరంజీవి వ్యవహరించారు.

# చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ లో బాబు జగజీవన్ రామ్ 117 వ జయంతి.




మదనపల్లి ఏప్రిల్ 5, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ నందు బాబు జగజీవన్ రామ్ 117 వ జయంతి వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా సంస్థ అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ డాక్టర్. జి.వి.ఎస్ బాబు మాట్లాడుతూ రాజకీయ విలువలకు నిలువు టద్దం బాబు జగ్జీవన్ రామ్ అన్నారు. భారత ఆహార పంపిణీ వ్యవస్థ ఆవిష్కర్త అని గుర్తు చేశారు. బాబూజీ మార్గమే దేశానికి రక్షఅని పేర్కొన్నారు.సంస్థ జనరల్ సెక్రటరీ కవిత రాణి మాట్లాడుతూ సుభాష్ చంద్రబోస్ కు నచ్చినటు వంటి గొప్ప సంఘ సంస్కర్త, స్వాతంత్ర సమర యోధుడు హరిత విప్లవానికి సహకారం అందించి దూరదృష్టి కలిగిన మహానేత బాబు జగ్జీవన్ రామ్ అని ఆయన అడుగు జాడల్లో యువతరం నడవాలని తెలిపారు.ఈ కార్యక్రమం లో కోశాధికారి పట్నం గిరిజమ్మాల్ , మాధ్యమ పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు

# చిల్లకూరు మండలంలో యదేచ్ఛగా గ్రావెల్ దందా....

## రెవెన్యూ, మైనింగ్ శాఖల అధికారుల కనుసన్నల్లో జోరుగా గ్రావెల్ మాఫియా ...

నెల్లూరు ఏప్రిల్ 5(తరణం బ్యూరో )చిల్లకూరు మండలంలో గ్రావెల్ మాఫియా రెచ్చిపోతోంది...మైనింగ్ , రెవెన్యూ శాఖ అధికారుల కనుసన్నల్లో గ్రావెల్ మాఫియా దందా యదేచ్ఛగా సాగుతోందని విమర్శలు వినిపిస్తున్నాయి...తిక్కవరం, కలవకొండ గ్రామాల సమీపంలో 30 అడుగుల లోతులో అక్రమ త్రవ్వకాలు జరుపుతున్నా మామూళ్ల మత్తులో అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపణలు వున్నాయి...అనుమతులు కొంత, త్రవ్వేది కొండంత అన్న చందాన వందల కొద్దీ టిప్పర్ల ద్వారా గ్రావెల్ అక్రమ రవాణా జరుగుతున్నా సంబంధిత శాఖల ఏ ఒక్క అధికారి కూడా ఆ వైపు కన్నెత్తి చూడటం లేదు...గూడూరు , చిల్లకూరు మైనింగ్ , రెవెన్యూ శాఖల అధికారుల తీరుపై సర్వత్రా విమర్శలు వినిపిస్తున్నాయి.. ఓ వైపు ఎన్నికల కోడ్ వున్నా ఎన్నికల కమిషన్ ఆదేశాలను లెక్కచేయని విధంగా ఇక్కడ అధికారులు వ్యవహరిస్తున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి...నిన్న మొన్నటి వరకూ ఆయనకే వైసీపీ ఎమ్మెల్యే టికెట్ అంటూ వార్తల్లో నిలిచిన గూడూరు ఆర్డీవో కిరణ్ కుమార్ బదిలీ కాకపోవడం పట్ల ప్రతి పక్షాల నుండి విమర్శలు కూడా ఉన్నాయి.... కొందరు అవినీతి పరులకు కొమ్ము కాస్తూ నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని , ఆర్డీవో తన సీసీ ద్వారా అక్రమార్కులకు అండగా నిలుస్తూ ఇప్పటికే గ్రావెల్ , క్వార్జ్ మాఫియా ను ప్రోత్సహించారనే గుసగుసలు గుప్పుమంటున్నాయి.... మరో వైపు నిత్యం అధిక వేగంతో వెళ్తున్న గ్రావెల్ లారీలు కారణంగా తూర్పు కనుపూరు ముత్యాలమ్మ జాతర కు వెళ్లేందుకు సుదూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులు ఇబ్బందులు పడుతున్నారు...మామూళ్ల మత్తులో పట్టించుకోని రెవెన్యూ, మైనింగ్ శాఖ అధికారులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు...అక్రమార్కులకు కొమ్ము కాస్తున్న కొందరు అధికారులను బదిలీ చేస్తే తప్ప దందాలు ఆగవని పలువురు చర్చించుకుంటున్నారు...జిల్లా కలెక్టర్ దృష్టి సారించి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# బాబూ జగ్జీవన్‌రాం సేవలు స్ఫూర్తిదాయం..

## జిల్లా కలెక్టర్ హరి నారాయణన్

నెల్లూరు ఏప్రిల్ 5(తరణం బ్యూరో )దేశ స్వాతంత్ర్య ఫలాలు అన్ని వర్గాల ప్రజలకు అందాలన్న లక్ష్యంతో, సమసమాజ స్థాపన కోసం, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన గొప్ప సంఘ సంస్కర్త బాబు జగ్జీవన్ రామ్ అని, వారిని స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరు సమ సమాజ స్థాపనలో భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ ఎం హరినారాయణన్ పిలుపునిచ్చారు.బాబు జగ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకొని శుక్రవారం నగరంలోని వేదాయపాలెం కూడలిలో గల బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి కలెక్టర్ పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. సమాజంలో ప్రతిఒక్కరికి ప్రభుత్వ ఫలాలు అందాలని, అన్నివర్గాలు ఆనందంగా జీవించాలని వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం కృషిచేసిన గొప్ప మహనీయులు డా. బాబు జగ్జీవన్ రామ్ అని అన్నారు. గొప్ప పరిపాలనాదక్షుడు జగ్జీవన్‌రాం అని, ఆయన ఏ శాఖలో పనిచేసినా ఆ శాఖకు వన్నె తెచ్చారని, వారు కేంద్ర మంత్రివర్గంలో ఒక్క ఆర్థిక శాఖ మినహాయించి మిగిలిన ప్రధాన శాఖలన్నీ నిర్వర్తించారన్నారు. కేంద్ర కార్మిక శాఖామంత్రి గా పనిచేసిన సమయంలో కార్మికుల హక్కుల పరిరక్షణకు, కార్మికుల ఉద్యోగ భద్రతకు కృషి చేశారన్నారు. బాబు జగ్జీవన్ రామ్ ఒక సామాన్యమైన పేద కుటుంబంలో జన్మించి దేశానికే ఉప ప్రధానిగా పనిచేసిన వ్యక్తి అని అన్నారు. అదేవిధంగా కార్మిక, వ్యవసాయ శాఖ మంత్రిగా అనేక సంస్కరణలు తీసుకొని వచ్చి దేశానికే ఆదర్శంగా నిలిచారని, వారిని స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరూ సమ సమాజ స్థాపనలో భాగస్వాములు కావాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా సోషల్ వెల్ఫేర్ డిడి రమేష్, దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.



# సంక్షేమం అభివృద్ధి ని చూసి ఆశీర్వదించండి..

## కొత్తిండ్లు పంచాయతీ లో వైకాపా ఇంటింటా ఎన్నికల ప్రచారం.

### మాజీ ఎమ్మెల్సి నరేష్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్ అహమ్మద్.



మదనపల్లి ఏప్రిల్ 5, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :మదనపల్లి మండలం కొత్తిండ్లు పంచాయతీ లో శుక్రవారం ఇంటింటా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం లో మాజీ ఎమ్మెల్సి నరేష్ కుమార్ రెడ్డి, మదనపల్లి అసెంబ్లీ ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్ అహమ్మద్, అన్నమయ్య జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ ఎస్ ఏ కరీముల్లా, మాజీ జడ్పిటిసి భాస్కర్, కొత్తిండ్లు సర్పంచ్ షేక్ ఆసియా బేగం, మునిసిపల్ వైస్ చైర్మన్ జింకా చలపతి, స్థానిక యువ నాయకులు ఇర్ఫాన్, నాయకులు రఘు నాథ రెడ్డి, జగన్నాథ్ రెడ్డితో పాటు స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నరేష్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల కష్టాలు తెలిసిన వ్యక్తి నిస్సార్ అహమ్మద్ అన్నారు. గత ఐదేళ్ళ సంక్షేమం అభివృద్ధి ని చూసి వైఎస్ఆర్సిపి పార్టీ ఎంపీ అభ్యర్థి మిథున్ రెడ్డి ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్ అహమ్మద్ లను ఆశీర్వదించాలని కోరారు. విద్య వైద్యరంగంలో విప్లమాత్మకమైన మార్పులు తీసుకువచ్చిన ఏకైక వ్యక్తి వైఎస్.జగన్ మోహన్ రెడ్డి అని కావున ఫ్యాన్ గుర్తు కు ఓటు వేయాలని కోరారు. ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్ అహమ్మద్ మాట్లాడుతూ మదనపల్లి నియోజకవర్గం అభివృద్ధికి పేద ప్రజల సంక్షేమానికి అవినీతిరహిత పరిపాలనకు గాను ప్రజలు వైఎస్ఆర్సిపి పార్టీకి అండగా నిలిచి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. విద్య వైద్యరంగంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకువచ్చి వాలంటీర్లు, సచివాలయాల వ్యవస్థ ద్వారా బాపూజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యాన్ని తీసుకువచ్చిన జన నేత జగన్మోహన్ రెడ్డి అన్నారు. అన్నమయ్య జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ ఎస్ ఏ కరీముల్లా మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు పేదల గడపకు చేరాలంటే మళ్లీ జగనన్నకే అధికారం ఇవ్వాలని ప్రజలను కోరారు. వైసీపీ మాత్రమే సామాన్య బడుగు బలహీన వర్గాలకు మేలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమం లో మాజీ మండల కోఆప్షన్ సభ్యులు ఇస్మాయిల్, ఎంపిటిసి రఫీ, హరిబాబు, వార్డు మెంబర్ శేఖర్, రవి, రమణ తో పాటు వైకాపా నాయకులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# స్వాతంత్ర సమరయోధుడు బాబు జగ్జీవన్ రాయ్ జయంతి వేడుకలు

## -ఎస్ ఎఫ్ ఐ.

కడప, చిన్న చౌక్, ఏప్రిల్ -05-(తరణం విలేఖరి)-ఖాజీపేటమండలంలోని స్థానిక బాయ్స్ హై స్కూల్ నందు భారత విద్యార్థిసంఘం (ఎస్ ఎఫ్ ఐ ) ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రాయ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి దుగ్గిశెట్టి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుడు, సంఘ సంస్కర్త, రాజకీయవేత్త అయిన జగజ్జీవన్ రాం బీహార్లోని వెనుకబడిన వర్గాలనుంచి వచ్చాడని, దేశంకోసం,బడుగువర్గాలకోసం అతనుచేసిన త్యాగాల ఫలితంగా బాబూజీగా ప్రసిద్ధుడైనాడని ఆయన తెలిపారు.భారత పార్లమెంటులో నలభై ఏళ్ళపాటు వివిధ మంత్రిపదవులు నిర్వహించడమే కాకుండా ఉపప్రధానిగా వ్యవహరించాడని అన్నారు. 1935లో అంటరాని వారికి సమానత్వం కోసం అంకితమైన ఆల్ ఇండియా డిప్రెస్డ్ క్లాసెస్ లీగ్ అనే సంస్థను స్థాపించడంలో ఆయన కీలకపాత్ర పోషించాడని,1937లో బీహార్ శాసనసభకు ఎన్నికయ్యై, ఆ తర్వాత గ్రామీణ కార్మిక ఉద్యమాన్ని నిర్వహించాడని ఆయన తెలియజేశాడు. అదేవిధంగా దేశంలో ఉన్న కార్మిక వర్గాలకు,శ్రామికులకు అండగాఉంటూ మొట్టమొదటి క్యాబినెట్ లో కార్మికమంత్రిగా పదవినిచేపట్టి చిన్నవయసునుండి తను పడినకష్టాలను ఎవరు పడకూడదని కార్మికులకు కుటుంబాల పిల్లలకు విద్యను అభ్యసించడానికి తోడ్పడ్డారన్నారు.ఇప్పుడున్న పరిస్థితుల్లో ఇలాంటి గొప్ప స్వతంత్ర సమరయోధుడు,సంఘ సంస్కర్తను విద్యార్థులు ,యువకులు ఆదర్శంగాతీసుకున్నపుడే వారు ఉన్నతస్థాయికి చేరుకుంటారని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు అభినయ్ ,బన్నీ ప్రసాద్ ,పండు ,సుబ్బు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




# 6వ తేదీన పవిత్రమై షబేఖదర్ పండుగ

కడప, చిన్న చౌక్, ఏప్రిల్ -05-(తరణం విలేఖరి)-కడపనగరంలోని ట్రంక్ రోడ్ లో ఉన్న ప్రభుత్వ ఖాజీ కార్యాలయంలో ప్రభుత్వ ఖాజీ, బుఖారియా మస్జిద్ ఇమామ్ ఓ ఖతిబ్, ముతవల్లి సయ్యద్ సిరాజుద్దీన్ బుఖారి సాహెబ్ లు మాట్లాడుతూ ఈనెల 6వతేదీన శనివారంరాత్రి పవిత్రమైన షబేఖదర్ పండుగ ఉంటుందిని ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవిత్రమైన రంజాన్ మాసంను పురస్కరించుకొని, ఈ నెల 6వ తేదీన కడప నగరంలోని రవీంద్ర నగర్ లో ఉన్న బుఖారియా మస్జిద్ లో రాత్రి 9 గంటలకు షబే ఖదర్ ప్రార్థనలతోపాటు ఆధ్యాత్మిక సందేశాలు ఉంటాయని, భక్తిశ్రద్ధలతో ముస్లిం సోదరులు పండుగ జరుపుకోవాలన్నారు.



# రాయచోటి అసెంబ్లీ స్థానాన్ని రాజంపేట పార్లమెంటు స్థానాన్ని అత్యధిక మెజార్టీతో గెలిపించండి...

### -రామాపురం మండలం కల్పనాయన చెరువు గ్రామం గాలం గాలంగుండ్ల పల్లె, ముగి రెడ్డి గారి పల్లెలో ఇంటింటి ప్రచారం చేసిన తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు
### -పూలదండలతో ఘన స్వాగతం పలికిన గాలంగుండ్ల పల్లె, ముగి రెడ్డి గారి పల్లె ప్రజలులి
### -అడుగడుగునా మంగళహారతులతో బ్రహ్మరథం పట్టిన గ్రామస్తులు





రామాపురం ఏప్రిల్ 05 ( తరణం విలేఖరి ) : అన్నమయ్య జిల్లా రామాపురం మండలంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా కల్పనాయుని చెరువు, గాలం గుండ్ల పల్లె, ముగి రెడ్డి గారి పల్లెలో ఇంటింటి ప్రచారం నిర్వహించిన రాయచోటి తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారికి మంగళ హారతులు పూలదండలతో ఘన స్వాగతం పలికారు. రాబోయే ఎలక్షన్ లలో ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేయాలని మీకు ఎలాంటి కష్టం వచ్చినా అండగా ఉంటానని హామీ ఇచ్చారు.అనంతరం ఆయన కరపత్రాల పంచుతూ సైకిల్ గుర్తుకు ఓటు వేసి రాయచోటి అసెంబ్లీ స్థానాన్ని రాజంపేట పార్లమెంటు స్థానాన్ని అత్యధిక మెజార్టీతో గెలిపించవలసిందిగా కోరారు ఈ కార్యక్రమంలో కల్పనాయన చెరువు గ్రామస్తులు, గలవగుండ్ల పల్లి, ముగి రెడ్డి గారి పల్లె ముఖ్య నాయకులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పోతబోలు పంచాయతీలో ఎమ్మెల్యే అభ్యర్థి షాజహాన్ బాషా కు బ్రహ్మ రథం పట్టిన ప్రజలు.

మదనపల్లి ఏప్రిల్ 5, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :మదనపల్లి మండలం పోతబోలు పంచాయతీలో ఉమ్మడి పార్టీ ల ఎమ్మెల్యే అభ్యర్థి షాజహాన్ బాషా కు ప్రజలు బ్రహ్మ రథం పట్టారు.గురువారం రాత్రి మాజీ సర్పంచ్ పఠాన్ ఖాదర్ ఖాన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమం లో స్థానిక ప్రజలు షాజహాన్ భాషా సాధారంగ ఆహ్వానించారు. అలాగే పలువురు టిడిపి పార్టీలో చేరారు. షాజహాన్ భాషా అధికారంలో ఉన్నప్పుడు ప్రభుత్వ పాఠశాలలో 20 తరగతి గదులను కట్టించారని, అలానే రోడ్లు, కాలువలు నిర్మించి, నీటి సమస్య లేకుండా ఆనాడు చేశారని గుర్తు చేశారు. ఈనాడు అభివృద్ధి జరగలేదని షాజహాన్ బాషా కు తెలియజేశారు. ఇప్పటికి పల్లెల్లో గుడిసెలు కనిపిస్తున్నాయిని వాటి స్థానంలో పక్కా ఇల్లు నిర్మిస్తామని షాజహాన్ భాష హామీ ఇచ్చారు. ఉమ్మడి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పోతబోలు గ్రామ పంచాయతీ సమస్యలు పరిష్కరిస్తా మన్నారు. అలాగే పంచాయతీ లోని గ్రామాల్లో ప్రజా గళం ప్రదర్శన, ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అలాగే స్థానిక ప్యారనగర్ లో గల మజీద్ నందు రంజాన్ మాసం లో చివరి శుక్రవారం నమాజ్ లో పాల్గొన్నారు. అనంతరం ముస్లిం లతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ వచ్చే నెలలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ మేలు చేసే ప్రభుత్వానికి అండగా నిలిచి సైకిల్ గుర్తు పై ఓటు వేసి ఆశీర్వ దించాలని కోరారు. టిడిపి, జనసేన, బిజెపి ప్రభుత్వం మాత్రమే రాష్ట్ర దేశ అభివృద్ధి, ప్రజల సంక్షేమం పరిశ్రమల ఏర్పాటు, ఉపాధి కల్పన కు ప్రాధాన్యత ఇస్తాయిన్నారు.





# కూటమి అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ముందుకెళ్లాలి

### జనసైనికులు తమ సత్తా చూపాలి

రాజంపేట. ఏప్రిల్ .5 (తరణం ప్రతినిధి)టిడిపి, జనసేన, బిజెపి కూటమి గెలుపే లక్ష్యంగా ముందుకెళ్లాలని, రానున్న ఎన్నికలలో కూటమి అభ్యర్థి గెలుపే లక్ష్యంగా జనసైనికులు తమ సత్తా ఏంటో చూపాలని జనసేన పార్టీ సమన్వయకర్త అతికారి దినేష్ జన సైనికులు, కార్యకర్తలు, వీర మహిళలకు సూచించారు. శుక్రవారం మన్నూరులోని యల్లమ్మ ఆలయం సమీపంలో గల జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలతో కలిసి అతికారి దినేష్ ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశం అనంతరం తెలుగుదేశం పార్టీ రాజంపేట అసెంబ్లీ అభ్యర్థి సుగవాసి సుబ్రహ్మణ్యం తన అనుచరులతో కలిసి జనసేన కార్యాలయంలో దినేష్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. పొత్తులో భాగంగా అనూహ్య పరిణామాలతో రాజంపేట అసెంబ్లీ స్థానం తనకు లభించిందని, జనసేన నాయకుల సంపూర్ణ సహకారం తనకు కావాలని సుగవాసి కోరగా జనసేన నాయకులను ఉద్దేశించి అతికారి దినేష్ మాట్లాడుతూ పొత్తు ధర్మాన్ని పాటించి ప్రతి జన సైనికుడు కూటమి అభ్యర్థి గెలుపు కోసం కృషి చేయాలని తెలిపారు. టిడిపి అభ్యర్థి సుగవాసి సుబ్రహ్మణ్యం గెలుపు జనసేన గెలుపుగా భావించాలని, అధినేత పవన్ కళ్యాణ్ పిలుపుమేరకు ప్రతి కార్యకర్త ఒక సైనికుడిలా అంకితభావంతో పనిచేసే సుగవాసిని అత్యధిక మెజారిటీతో గెలిపించుకుని రాజంపేట నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడాలని పిలుపునిచ్చారు. మదనపల్లికి తరలిపోయిన వైద్య కళాశాల తిరిగి రాజంపేటకు రావాలన్నా, తెగిపోయిన అన్నమయ్య ప్రాజెక్టు పునర్నిర్మాణం కావాలన్నా, భ్రష్టు పట్టిన రాజంపేట మున్సిపాలిటీ అభివృద్ధి చెందాలన్నా సుగవాసిని గెలిపించుకోవాల్సిన బాధ్యత మనపై ఉందని గుర్తు చేశారు. అలాగే రాష్ట్రంలో రాక్షస పాలనను అంతమొందించి ప్రజాస్వామ్య రాజ్యం ఏర్పాటు చేసేందుకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న జనసేన, బీజేపీ, టిడిపి నాయకులు, కార్యకర్తలు నడుం బిగించాలని, ఈ ఎన్నికలను మరో కురుక్షేత్ర యుద్ధం గా భావించి దుర్యోధన పాలనను అంతమొందించేందుకు ప్రతి ఒక్కరూ సమిష్టి కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం సుగవాసి సుబ్రహ్మణ్యం ను శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.




# రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

### -శిబిరం లో 50 మంది ఉద్యోగులు రక్తదానం
### - జిల్లా రెడ్క్రాస్ చైర్మన్ బీవీ కృష్ణారెడ్డి

కైకలూరు ఏప్రిల్ 05 (తరణం ప్రతినిధి)కైకలూరు లోని పద్మ పూజిత ఫైనాన్స్ లిమిటెడ్ కార్యాలయంలో రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరంలో 50 మంది ఉద్యోగులు రక్తదానం చేశారని జిల్లా రెడ్క్రాస్ చైర్మన్ బీవీ కృష్ణారెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా పద్మ పూజిత ఫైనాన్స్ లిమిటెడ్ జోనల్ ఇన్చార్జ్ బి ఫణి కుమార్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఒకరోజు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న తమ శాఖలలో రక్తదాన శిబిరాలను నిర్వహిస్తున్నామని, ఉద్యోగులతో పాటు కస్టమర్లను కూడా రక్తదానం చేసేలా అవగాహన పరుస్తున్నామని అన్నారు.క్రమంలో పద్మ పూజిత మేనేజర్ బి అనిల్ కుమార్, జోనల్ ఇంచార్జ్ బి. ఫణి కుమార్, రెడ్ క్రాస్ పి ఆర్ ఓ కే వి రమణ, రెడ్ క్రాస్ సిబ్బంది పాల్గొన్నారు.




# ఘనంగా శ్రీ అవధూత నారాయణ రెడ్డి యోగేంద్ర స్వాముల వారి 110 వ ఆరాధన ఉత్సవాలు



బ్రహ్మంగారి మఠం, ఏప్రిల్ 05(తరణం విలేఖరి) : మండల కేంద్రంలోని బ్రహ్మం సాగర్ సమీపాన వెలసిన శ్రీ అవధూత నారాయణ రెడ్డి యోగేంద్ర స్వాముల వారి ఆరాధన మహోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. గణపతి పూజ, హోమాలు, అన్నదానం, తదితర సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతున్నాయి. పుర ప్రజలు, భక్తులు తదితరులు స్వామి వారిని దర్శించుకున్నారు.

# అవధూత శ్రీ నారాయణ రెడ్డి స్వామి 110 వ ఆరాధన మహోత్సవం





బ్రహ్మంగారి మఠం, ఏప్రిల్ 05 (తరణం విలేఖరి) : శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి మఠం సమీపంలోని కొత్త బసాపురం గ్రామం శ్రీ సాధుమాత సాలమ్మ ఆశ్రమం నందు అవధూత శ్రీ నారాయణ రెడ్డి 110 వ ఆరాధనోత్సవం 29 నుండి ఈనెల 6 వ తేదీ వరకు శ్రీ సాధుమాత సాలమ్మ ఆశ్రమం నందు ఆరాధన మహోత్సవాలు నిర్వహించనున్నట్లు భూమిరెడ్డి సుబ్బిరెడ్డి సోదరులు తెలిపారు. బ్రహ్మంసాగర్ ప్రాజెక్టు ముంపుకు గురైన ఓబులరాజు పల్లెలో సమాధి చెందిన అవధూత శ్రీ యోగి నారాయణ రెడ్డి స్వాములకు భక్తురాలుగా తమ జీవితాన్ని యావత్తు ధారా దత్తం చేసి గ్రామాల్లో సంచరిస్తూ భక్తులు ఇచ్చిన వస్తువులు, సరుకులు, నగదు సొమ్ముతో సాధుమాత శ్రీ సాలమ్మ ఆశ్రమంలో అన్నదానం చేసేది. ఆ క్రమంలో శ్రీ సాధుమాత సాలమ్మ 2020 డిసెంబర్ 12 వ తేదీన కైవల్యం చెందారు. శ్రీ సాధుమాత స్థాపించిన నారాయణ స్వామి మఠం దేవాలయ ప్రాంగణంలో సమాధి ఏర్పాటు చేసినట్లు ఆలయ ధర్మకర్తలు తెలిపారు. నాటి నుండి నేటివరకు ఆమె తదనంతరం యధావిధిగా ఆశ్రమ నిర్వహణ అన్నదాన కార్యక్రమం కొనసాగించుటకు ధార్మికులు, దాతల సహకారం అవసరం. ప్రస్తుతం అమ్మవారి శిష్యులు శ్రీ సాధుబాల సుబ్బారెడ్డి ఆశ్రమ నిర్వహణ చేస్తున్నారు. అలాగే శ్రీ సాధు కృష్ణయ్య స్వామి సాధుమాత సాలమ్మ నిర్మించిన నారాయణ స్వామి ఆలయ ప్రాంగణంలో నిత్య అన్నదానము కొనసాగుటకు ధార్మికులు, భక్తులు ధన, ధాన్య, వస్తురూపేనా ఇచ్చి సహకరించగలరని వారు కోరుతున్నారు. అన్నదానమును మించిన దానము లేదని ఆర్యోక్తి. పదిమందికి అన్నదానం చేసి స్వామి కృపకు పాత్రులు కాగలరన్నారు. నిర్వహణ దాతలుగా భోగిరెడ్డి నడిపి గురివిరెడ్డి కుమారుడు అబ్బిరెడ్డి భార్య చంద్రకళ అలాగే భోగిరెడ్డి ఓబుల రెడ్డి ధర్మపత్ని రాజేశ్వరి కుటుంబ సభ్యులతో 6 వ తేదీ స్వస్తి శ్రీ శోభకృత్ నామ సంవత్సర పాల్గుణ బహుళ ద్వాదశి శనివారం శ్రీ అవధూత నారాయణ రెడ్డి స్వామి సమాధి నిష్ఠ వహించిన పవిత్ర దినము. రాత్రి 7 గంటల నుండి 7 వ తేదీ ఉదయం ఏడు గంటల వరకు హరేరామ హరేకృష్ణ భజనతో పాటు వివిధ రకాల పూజాది కార్యక్రమాలు నిర్వహించనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమానికి మండల పరిధిలోని వివిధ గ్రామల నుండి భజన బృందాలు భజన్లో పాల్గొననున్నట్లు ఆలయ ధర్మకర్తలు తెలిపారు. అదే రోజు 6 వ తేది మహా ప్రసాదము వినియోగం, సాయంత్రం 5 గంటలకు మఠం పురవీధుల్లో శ్రీ నారాయణ స్వామి యొక్క ఉత్సవ విగ్రహంతో మెరవణి వైభవంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించనున్నట్లు ధర్మకర్తలు తెలియజేశారు. ఆలయ ఆశ్రమ నిర్వాహకులుగా లెక్కల సిద్ధారెడ్డి, మూలె బాలసుబ్బా రెడ్డి, మజ్జారి చిన్నబ్బ, సాదు కృష్ణయ్య స్వామి తోపాటు ఆకుల సాలమ్మ ఆలయ ఆశ్రమ నిర్వాహకులుగా వ్యవహరిస్తున్నట్లు ధర్మకర్తలు తెలిపారు. ప్రతిరోజు అన్నదానముతో పాటు వివిధ రకాల భజనలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వారు తెలిపారు.

# బహుజన బీమ్ సేన ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి.




మదనపల్లి ఏప్రిల్ 5, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :బహుజన బీమ్ సేన ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి ని స్థానిక రామారావు కాలనీ మున్సిపల్ పార్క్ దగ్గర డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద నిర్వహించారు. శుక్రవారం డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 116వ జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బహుజన బీమ్ సేన అధ్యక్షులు పుంగనూరు శేషాద్రి, బహుజన బీమ్ సేన నాయకులు నాగరాజు, సుదీర్, నాగార్జున, నవీన్ నాయక్, విజయ్, అల్తాఫ్, గంగాధర్, నరేష్ లు పాల్గొన్నారు.

# విద్యుత్తు చోరులకు స్థానిక అధికారుల అండ పై పలువురు ఆగ్రహం..

## దొంగ కరెంటు పాల్పడ్డ వారిపై తగు చర్యలు..



నెల్లూరు ఏప్రిల్ 5(తరణం బ్యూరో )రాపూరు మండలం పంగిలి గ్రామ సర్పంచ్ భర్త కూకటి పెంచలయ్య పంగిలి చెక్ పోస్టు పక్కన మద్దూరు పాడు చెరువు లో అక్రమ విద్యుత్ తీసుకుని కొన్ని గుడిసెలు వేయించి ఆ గుడిసెల్లో అనైతికంగా అటవీ మరియు ప్రైవేట్ సంపదను దొంగతనంగా నరికిస్తున్నారనీ అక్కడ వున్న కూలీలు ఒప్పుకున్నారు. వీరి గురించి విద్యుత్తు శాఖ ఏఈ, లైన్ మెన్ లకు ఆధారాలతో ఆ ప్రదేశం నుంచి పంపినా విద్యుత్తు చౌర్యం కింద కేసు నమోదుకు వారు స్పందించలేదు. కావున ఉన్నతాధికారులు స్పందించి వెంటనే విద్యుత్తు చౌర్యం చేయించిన అతని పై ఎలక్ట్రిసిటీ యాక్ట్ 135 చట్టం ప్రకారం కేసు ను నమోదు చేయాలని పలువురు కోరుతున్నారు.

# ఓటు హక్కు వినియోగించుకోవడం కనీస బాధ్యత..

## చేజర్ల ఎస్టీ కాలనీలో గిరిజనులకు ఓటుహక్కు వినియోగంపై అవగాహన..కలెక్టర్




నెల్లూరు ఏప్రిల్ 5(తరణం బ్యూరో )భారత రాజ్యాంగం ప్రసాదించిన ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవడం ప్రతిఒక్కరి బాధ్యతగా గుర్తెరగాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఎం హరినారాయణన్ పిలుపునిచ్చారు. శుక్రవారం చేజర్ల మండలంలో కలెక్టర్ పర్యటించారు. చేజర్ల ఎస్టీ కాలనీలో నిర్వహించిన ఓటర్ల చైతన్యపరిచే కార్యక్రమం (స్వీప్)లో పాల్గొని గిరిజనులకు ఓటుహక్కు ప్రాధాన్యత, వినియోగించుకోవాల్సిన ఆవశ్యకతపై వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నో అభివృద్ధి చెందిన దేశాల్లో కూడా పౌరులందరికీ ఓటు హక్కు ఒకేసారి కల్పించబడలేదని, స్వాతంత్రం వచ్చిన తర్వాత అంబేద్కర్ మనకు అందించిన రాజ్యాంగంలో కుల మతాలకు అతీతంగా 21 ఏళ్లు దాటిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించినట్లు చెప్పారు. ఎంతోమంది త్యాగధనుల ఫలితంగా లభించిన స్వాతంత్ర్య భారతావనిలో రాజ్యాంగం ప్రసాదించిన గొప్ప ఆయుధం ఓటు అని, ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు ప్రతిఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవడం కనీస బాధ్యతగా భావించాలన్నారు. మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో తమ ఓటుహక్కును వినియోగించుకుని దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. క్షేత్రస్థాయిలో వెనుకబడిన ప్రాంతాల్లో ఓటర్లను చైతన్యపరిచేందుకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. పోలింగ్ కేంద్రాల్లో వృద్ధులు, వికలాంగులకు ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేపడుతున్నట్లు ఈ సందర్భంగా కలెక్టర్ చెప్పారు. బూత్‌లెవల్ అధికారులు ప్రతి ఇంటికి వచ్చి మీ పోలింగ్ కేంద్రం ఎక్కడ వుందో తెలుపుతారని, ఓటరు స్లిప్ అందజేస్తారని కలెక్టర్ చెప్పారు. ఎండవేడిమి నుంచి ఇబ్బందులు లేకుండా టెంట్లు, కుర్చీలు, మంచినీరు వంటి సౌకర్యాలు కల్పించనున్నట్లు చెప్పారు. అలాగే ఇంకా ఓటరుగా నమోదు కాని 18 సంవత్సరాలు నిండిన వారు ఈనెల 14లోగా దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. ప్రతిఒక్కరూ తమ విలువైన ఓటును స్వేచ్ఛగా, నిజాయితీగా, నిర్భయంగా వినియోగించుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో ప్రజలు నిర్భయంగా, స్వేచ్ఛగా ఓటు వేసే విధంగా అన్ని ముందస్తు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. చేజర్ల మండలం బోడిపాడు ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన సమస్యాత్మక పోలింగ్ కేంద్రాన్ని కలెక్టర్ హరినారాయణన్ పరిశీలించారు. పోలింగ్ కేంద్రంలో గతంలో జరిగిన సంఘటనలు ,చేపట్టిన, చేపట్టాల్సిన ఏర్పాట్లపై రిటర్నింగ్ అధికారి మధులతను అడిగి తెలుసుకున్నారు. సమస్యాత్మక కేంద్రాల పరిధిలోని ఓటర్లందరూ భయం లేకుండా స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకునేలా ప్రశాంత వాతావరణం కల్పించాలని సూచించారు. అనంతరం ఓటర్లతో మాట్లాడి వారి ఓటు ఎక్కడ ఉంది, గతంలో ఎక్కడ వేశారు మొదలైన వివరాలను అడిగి తెలుసుకుని, స్వచ్ఛందంగా, స్వేచ్ఛగా తమ ఓటు వినియోగించుకోవాలని వారికి సూచించారు.కలెక్టర్ వెంట ఆత్మకూరు అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి మధులత, పోలీస్ ఇన్స్పెక్టర్,తహసిల్దార్, యం పి డి ఓ స్థానిక అధికారులు, బిఎల్‌వోలు ఉన్నారు.

# రంగు మారుతున్న రాజకీయం

**-రాజీనామాలతో సంకేతాలు షురూ**
**-అంతర్మదనంలో అధికార పార్టీ నేతలు**
**- దున్నుతుల రఘురాం రెడ్డి**



ఒంటిమిట్ట ఏప్రిల్ 05 తరణం విలేఖరి ఒంటిమిట్ట మండలం జేఏసీ కన్వీనర్ దున్నుతుల రఘురాం రెడ్డి తన పదవికి, పార్టీకి రాజీనామా చేశారు. ఆయన శుక్రవారం ఒంటిమిట్టలో మాట్లాడుతూ మేడా మల్లికార్జున రెడ్డికి రాజంపేట శాసనసభ స్థానాన్ని కేటాయించకపోవడంతో అసంతృప్తితో రాజీనామా చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఒంటిమిట్ట సిద్ధవటం మండలాలలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో ముసలం పూనుకున్నదని అన్నారు. మేడాకు టికెట్ రాకపోవడంతో తలెత్తిన విభేదాలు తలత్థాయన్నారు. దీంతో సిట్టింగ్ ఎమ్మెల్యే మేడా వర్గీయులు తిరగబడుతున్నారని అన్నారు. సింగిల్ విండో చైర్మన్లు మాజీ చైర్మన్లు సర్పంచులు టిడిపిలోకి మారేందుకు సన్నాహాలు జరుగుతున్నాయన్నారు. ఫ్యాన్ కు బిగ్ షాక్ ఇచ్చేందుకు రంగం సిద్ధంగా ఉందన్నారు. ఒంటిమిట్ట మండల వైఎస్సార్ సీపీ నేత రఘురామ్ రెడ్డి రాజీనామాతో ఆట మొదలవుతున్నదన్నారు. పలువురు మేడ వర్గీయులు రాజీనామా చేసేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. మేడా వర్గీయులు సొంతగూటికి చేరేందుకు పావులు కలుపుతున్నారని వారు తెలిపారు. దీంతో ఒంటిమిట్ట సిద్ధవటం మండలాలలో వైయస్సార్సీపి పట్టు కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. అందరితో కలిసి చర్చించి భవిష్యత్తు రాజకీయంపై నిర్ణయం తీసుకుంటామని తెలిపారు.

# టిడిపి సుడిగాలి పర్యటన





ఒంటిమిట్ట ఏప్రిల్ 05 తరణం విలేఖరి ఒంటిమిట్ట మండలంలో రాజంపేట టిడిపి అసెంబ్లీ అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యం సోదరుడు రాష్ట్ర టిడిపి కార్య నిర్వాహక కార్యదర్శి టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు సుగవాసి ప్రసాద్ బాబు శుక్రవారం సుడిగాలి పర్యటన నిర్వహించారు. ,రాష్ట్ర టీడీపీ నాయకులు బాలిశెట్టి హరిప్రసాద్ , మండల ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి బొబ్బిలి రాయుడు, కల్లుగీత మాజీ డైరెక్టర్ కొమర వెంకట నర్సయ్య, మంటపంపల్లి ఎంపీటీసీ సుంకేసుల బాషా అధ్వర్యంలో సుడిగాలి పర్యటన నిర్వహించారు. ఒంటిమిట్ట టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు గజ్జల నరసింహారెడ్డి ని, ఒంటిమిట్ట లోని పలువురు టిడిపి సీనియర్ నాయకులు అంగదాల వెంకటసుబ్బయ్య, మావిళ్ళ ఈశ్వరయ్య,మామిడి శ్రీనివాసులు,, పెద్ద కొత్తపల్లి గ్రామానికి చెందిన క్లాస్ వన్ కాంట్రాక్టర్ ఎస్వి రమణ, కాపు నాయకులు కొత్తపల్లె వెంకటయ్య, డాక్టర్ జిలాన్ భాష, డాక్టర్ శివకుమార్, మోదుగుల నర్సింహులు, డాక్టర్ కృష్ణ, వార్డు సభ్యులు అనంతయ్య,పసుపులేటి వెంకటరమణ, నరసన్న గారి పల్లి ఈశ్వరయ్య లను తన నివాసాలకు వెళ్లి మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ప్రతి ఇంటిలోనూ ఆయనకు శాలువా కప్పి పుష్పమాల వేస్తూ ఘనంగా సత్కరించారు. వారిని ఆప్యాయంగా పలకరించారు. రాజంపేట తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బాలసుబ్రమణ్యంకి తమ సంపూర్ణ మద్దతు ఇచ్చి రాబోయే ఎన్నికలలో అత్యధిక మెజారిటీతో గెలిపించాలని వారిని ప్రసాద్ బాబు కోరారు ఈ కార్యక్రమంలో ప్రతాప్ రెడ్డి, బాలకృష్ణ,వినోద్ రెడ్డి,మధు,హరి అయవారయ్య,మాజీ సర్పంచ్ నరసింహులు,తదితరులు పాల్గొన్నారు. రాజంపేట నియోజకవర్గం ఒంటిమిట్ట మండలం రాచపల్లెలో ఒక వృద్ధురాలు పింఛన్ రాలేదని రాష్ట్ర టీడీపీ కార్యనిర్వహక కార్యదర్శి, టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు సుగావాసి ప్రసాద్ బాబుకి తన బాధను తెలియజేశారు. ప్రసాద్ బాబు రెండు నెలల్లో మన తెలుగుదేశం ప్రభుత్వం వస్తుంది. నీకు పెంచన్ ఇప్పిస్తానని హామీ ఇచ్చారు.

# బెటాలియన్ లో ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ వేడుకలు



సిద్ధవటం ఏప్రిల్ 5 (పత్తి శ్రీనివాసులు తరణం విలేఖరి) భాకరాపేట సమీపాన ఉన్న పోలీస్ బెటాలియన్ నందు కమాండెంట్ పి రవిశంకర్ అధ్యక్షతన బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా అడిషనల్ కమాండెడ్ నాగేశ్వరప్ప బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అట్టడుగు వర్గాల అభ్యున్నతి అణగారిన ప్రజల సమాన హక్కుల కోసం బాబు జగ్జీవన్ రామ్ చేసిన పోరాటం మర్చిపోలేనిది స్వాతంత్ర సమత యోధుడిగా ఉప ప్రధానిగా దేశ సేవకు అంకితమైన ఆయన జీవితం స్ఫూర్తిదాయతం బడుగు బలహీన వర్గాలకు చేసిన సేవలు మరువలేనివి ఆయన చేసిన సేవలను కొనియాడారు ఈ కార్యక్రమంలో అడిషనల్ కమాండెడ్ నాగేశ్వరప్ప, పి ఎస్ టి ప్రసాద్, జయ ప్రసాద్ బెటాలియన్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# కేంద్ర ప్రభుత్వం పదేళ్ల కాలంలో చేసిన అభివృద్ధిని ఆంధ్రప్రదేశ్ కు కేటాయించిన నిధులను ప్రజలకు వివరించాలి.

**కమలం పువ్వును ఓటర్లకు చేర్చి పార్లమెంట్ అభ్యర్థి ని గెలిపించాలి.**
**బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి మరియు ఆంధ్రప్రదేశ్ ఎన్నికల ఇంచార్జ్ అరుణ్ సింగ్.**




మదనపల్లి ఏప్రిల్ 5, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :కేంద్ర ప్రభుత్వం పదేళ్ల కాలంలో చేసిన అభివృద్ధిని ఆంధ్రప్రదేశ్ కు కేటాయించిన నిధులను ప్రజలకు వివరిస్తు కమలం పువ్వును ఓటర్లకు చేర్చి పార్లమెంట్ అభ్యర్థి ని గెలిపించాలని బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి మరియు ఆంధ్రప్రదేశ్ ఎన్నికల ఇంచార్జ్ అరుణ్ సింగ్ ఆదేశించారు. శుక్రవారం స్థానిక బై పాస్ రోడ్డు రామ తులసి కళ్యాణ మండపం నందు రాజంపేట పార్లమెంట్ విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశం లో అరుణ్ సింగ్ మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కమలం పువ్వును ఓటర్లకు చేర్చి ఆంధ్రప్రదేశ్ విభజన తర్వాత కేటాయించిన నిధులను గురించి తెలియజేసి మాజీ ముఖ్య మంత్రి బిజెపి అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. రాష్ట్ర సంఘటనా మంత్రి మధుకర్ మాట్లాడుతూ గతంలో 2014లో భారతీయ జనతా పార్టీ లోక్ సభ అభ్యర్థిగా దగ్గుబాటి పురందేశ్వరి పోటీ చేసి తక్కువ సమయం లో అత్యధిక ఓట్లు సాధించడం సానుకూల అంశంగా తీసుకుంటూ అన్ని విభాగాలు సమన్వయం చేసుకొని ఎన్నికల కోసం పనిచేయాలన్నారు. ముఖ్యంగా మూడు పార్టీలను సమన్వయం చేసుకొని ఒక మాజీ ముఖ్యమంత్రి ఈ ప్రాంతం నుండి లోక్ సభ అభ్యర్థిగా ఎన్నికైతే గతంలో ఆయన ప్రాతినిధ్యం వహించిన పీలేరు నియోజకవర్గంలో చేసిన అభివృద్ధిని గురించి తెలియజేస్తూ తగిన ప్రణాళికలతో పని చేయాలని తెలిపారు. రాజంపేట పార్లమెంట్ అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ పొత్తు ధర్మాన్ని అనుసరించి అందరిని కలుపుకుపోయి బూత్ స్థాయిలలో కమలం గుర్తును ఓటర్లకి తెలియ జేయాలని ముఖ్యంగా రాజకీయ అవగాహన ఉన్నటువంటి వారు తటస్థ ఓటర్లను బిజెపి వైపు ఆకర్షించే ప్రణాళికలను అమలు చేయాలన్నారు. తాను ముఖ్యమంత్రిగా ఉండగా ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను అలాగే మహిళల అభ్యున్నతి కోసం మిల్క్ చిల్లింగ్ యూనిట్ల కేటాయించడం, డ్వాక్రా మహిళలకు వడ్డీ రాయితీ పథకం అమలు చేసిన విషయాలను తెలియజేయడం తో చిత్తూరు జిల్లా కరువు తీర్చడానికి కండలేరు ప్రాజెక్టు ద్వారా 7వేల కోట్ల నిధులను కేటాయించిన విషయం గుర్తు చేశారు. వైసిపి ప్రభుత్వం పోలీసు ద్వారా పార్టీ ఏజెంట్లని బైండోవర్ కేసులు పెట్టి ఇబ్బందులు గురి చేస్తున్నందున దానిపై ప్రత్యేక దృష్టి పెట్టి లీగల్ సెల్ ఎలక్షన్ కమిషన్ కి ఫిర్యాదు చేయడం ద్వారా అప్రమత్తంగా ఉండాలని కోరారు. బీజేపీ రాష్ట్ర కార్యదర్శి నాగోతు రమేష్ నాయుడు మాట్లాడుతూ అభివృద్ధిని కోరుకున్న కిరణ్ కుమార్ రెడ్డి ఒకవైపు, దోచుకున్న వారు మరో వైపు ప్రాజెక్టుల కోసం నిధులు కేటాయించిన ఒకవైపు ఆ ప్రాజెక్టులు ధ్వంసం అయిపోయిన పట్టించుకోని వ్యక్తులు వైసీపీ వైపు అన్నారు. రైతులకు పాల ధర అత్యధికంగా వచ్చేలా అవకాశం కల్పించిన కిరణ్ కుమార్ రెడ్డి మన వైపు ఆ పాల ధరను కూడా వారే నిర్ణయించి రైతుల కష్టాన్ని దోచుకుంటున్న వారు వైసీపీ వైపు ఉన్నారని మరి ఎవరు కావాలో ప్రజలు నిర్ణయించు కోవలసిన సమయం ఆసన్నమైందని చెప్పారు.నంద్యాల పార్లమెంట్ ఇంచార్జ్ పోతుగూడ రమేష్ నాయుడు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం కీలకమైన పార్లమెంట్ సభ్యుడు మిథున్ రెడ్డి 10 సంవత్సరాల కాలంలో ఏం అభివృద్ధి చేశారని మళ్లీ ఓటు అడగడానికి మీరు వస్తున్నారని ప్రశ్నించారు. అన్నమయ్య డ్యాం కొట్టుకు పోయిన ఇప్పుటి వరకు తట్టెడు మన్ను కూడా తొలగించిన పాపాన పోలేదన్నారు. మూడు సంవత్సరాలుగా ఆ వరద బాధితులకు ఎటువంటి పునరావాస సౌకర్యాలు కల్పించలేదని అవేదన వ్యక్తం చేశారు. బిజెపి సీనియర్ నేత చల్లపల్లి నరసింహారెడ్డి మాట్లాడుతూ నేడు ప్రజలకు సువర్ణ అవకాశం వచ్చింది కనుక అందరం కలిసికట్టుగా పని చేయాలని కోరారు.బిజెపి కిసాన్ మోర్చా జాతీయ ఉపాధ్యక్షులు మరియు రాజంపేట లోక్ సభ ఎన్నికల ఇంచార్జ్ సురేష్ రెడ్డి మాట్లాడుతూ పది సంవత్సరాలుగా కేంద్రంలో అధికారంలో ఉన్న స్థానిక ప్రజా ప్రతినిధులైన ఎంపీలు, ఎమ్మెల్యేలు, స్థానిక సంస్థల నాయకులు లేకపోవడం వల్ల ప్రజలకు ఏమి చేయలేని పరిస్థితిలో ఉండడం బాధాకరం కావున ఈరోజు మనకు వచ్చినటువంటి ఈ అవకాశాన్ని సద్వినియోగ పరచుకొని పరిపాలన అధ్యక్షుడైన మాజీ ముఖ్యమంత్రి ని పార్లమెంటుకు పంపాలని కోరారు. రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు సాయి లోకేష్ మాట్లాడుతూ అత్యంత ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న లోక్ సభ శాసనసభ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు సైనికులు లాగా పనిచేస్తూ ఇంటింటికి తిరుగుతూ ఆంధ్రప్రదేశ్ కోసం కేంద్ర ప్రభుత్వం కేటాయించిన నిధులను గురించి తెలియజేస్తూ ఈ వైసీపీ ప్రభుత్వం తమ మేనిఫెస్టోలో తెలియజేసిన విషయాల్లో విఫలమైన తీరుని ఎండ గట్టాలని కోరారు.

# నరేందర్ కాలనీ లో లేడీస్ ఎంపోరియంను కౌన్సిల్లర్ లతో కలిసి ప్రారంభించిన..తుమ్మల రుస్వంత్ రెడ్డి



పఠాన్ చేరు, ఏప్రిల్ 05 (తరణం ప్రతినిధి):పఠాన్ చేరు నియోజకవర్గంలోని అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని 1వ వార్డ్ నరేంద్ర కాలనీలో లేడీస్ ఎంపోరియంని ప్రారంభించిన బిఆర్ఎస్ యువ నాయకులు తుమ్మల రుశ్వంత్ రెడ్డి, 21వ వార్డ్ కౌన్సిలర్ ఎడ్ల రమేష్, 24వ వార్డ్ కౌన్సిలర్ గిగ్గిల గోపి పద్మావతి. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు వసంతరావు, గోపాల్, వేణు, భవాని శంకర్, వెంకటేశ్వరరావు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# పఠాన్ చేరు ఎమ్మెల్యే తమ్ముడికి బెయిల మంజూరు



పఠాన్ చేరు, ఏప్రిల్ 05 (తరణం ప్రతినిధి):పఠాన్ చేరు బీఆర్ఎస్ ఎమ్మెల్యేమహిపాల్ రెడ్డి తమ్ముడు మధుసూదన్ రెడ్డికిబెయిల్ మంజూరైంది. 20 రోజుల తర్వాత బెయిల్ మంజూరు చేస్తూ కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. కాగా, గత నెల 20వ తేదీన అక్రమ మైనింగ్ కేసులో మధుసూదన్ రెడ్డి అరెస్ట్ అయిన విషయం తెలిసిందే. అరెస్ట్ చేశాక కోర్టులో హాజరు పర్చగా..14 రోజుల రిమాండ్ విధించింది. మరోవైపు, మధుసూదన్ రెడ్డికి చెందిన 'సంతోష్ సాండ్ మైనింగ్' కంపెనీ అనుమతులకు మించి ప్రభుత్వ భూముల్లో మైనింగ్ చేయడంతో పాటు లీజ్ అగ్రి మెంట్ ముగిసినా రెన్యూవల్ చేయించలేదని కలెక్టర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్పెషల్ టాస్కోర్స్' తెలిపింది. కమిటీ నివేదిక ప్రకారం పఠాన్ చేరు లోని లక్డారం, రుద్రారం, చిట్కుల్ గ్రామాల్లో ఆయన కంపెనీ అక్రమ మైనింగు పాల్పడినట్లు గుర్తించారు.

# బీజేపీతోనే మహిళా సాధికారత..కొండ సంగీత రెడ్డి



శేరిలింగంపల్లి, ఏప్రిల్ 05 (తరణం ప్రతినిధి):కేంద్రంలోని బిజెపి నరేంద్ర మోదీ ప్రభుత్వం లో మహిళల అభివృద్ధికి కట్టుబడి ఉందన్నారు. కొండా సంగీత రెడ్డి తన భర్త, చేవెళ్ల బీజేపీ ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్రెడ్డి ఆమె ఎన్నికల ప్రచారం కొనసాగిస్తున్నారు. కొండ సంగీతరెడ్డి మహేశ్వరం నియోజకవర్గంలో పర్యటించారు. బడంగ్ పేట, బాలాజీ నగర్ కాలనీలో 31వ వార్డు మహిళలతో సమావేశమయ్యారు. నరేంద్ర మోదీ సర్కారు మహిళా సాధికారత, సమగ్రాభివృద్ధికి పాటుపడుతోందని సంగీత రెడ్డి తెలిపారు. పీఎం విశ్వకర్మ, ముద్రాలోనై మహిళలు తమ కాళ్లపై తాము నిలబడేలా ప్రోత్సహిస్తోందని ఆమె అన్నారు. మహిళలు రాజకీయాలపై అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. లోకె సభ ఎన్నికల్లో కొండా విశ్వేశ్వర్రెడ్డిని గెలిపించడంలో మహిళలు పెద్ద సంఖ్యలో భాగం కావాలని సంగీతా రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# బహు సన్మాన గ్రహీత.

## డా వేణుగోపాలకృష్ణకి సీఐ సైధారావు సన్మానం.



ఖానాపూర్ ఏప్రిల్ 5(తరణం బ్యూరో)నిర్మల్ ప్రభుత్వ ఆసుపత్రి ఖానాపూర్ ప్రాంత నివాసి వైద్యాధికారి డా. వేణుగోపాలకృష్ణ దర్శకత్వం వహించి, నటించిన ప్రేమతో నాన్న లఘు చిత్రానికి నంది పుర స్కారం లభించింది. ఉత్తమ చిత్రం,గా ప్రేమతో నాన్న ఉత్తమ దర్శకునిగా డా. వేణుగోపాలకృష్ణ ఉత్తమ నటిగా సుహాసిని నంది పురస్కారాలు పొందిన నేపథ్యంలో డా. వేణుగోపాలకృష్ణ ని ఘనంగా సన్మానించారు. ఆదిలాబాద్, ఉట్నూర్, ఖానాపూర్, సూపరెన్ డెంట్ ఇప్పటికే పలు మార్లు ఉత్తమ వైద్యాధికారిగా పలు జాతీయ రాష్ట్ర, జిల్లా, స్థాయి పురస్కా కారాలు, అవార్డులు పొందారు. ఈ సందర్భంగా ఖానాపూర్ సిఐ సైదారావు, తో పాటు పోలీస్ సిబ్బంది, శ్యామ్ రాజ్ తదితరులు తన నివాసం లో సన్మానించి, అభినందించారు.

# ఘనంగా జగ్జీవన్ రామ్ జయంతి

## జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వన్



నిర్మల్ ఏప్రిల్4(తరణం బ్యూరో)భారత మాజీ ఉప ప్రధాని, బాబు జగ్జీవన్ రామ్ జయంతి ఉత్సవాన్ని కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఘనంగా శుక్రవారము నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్ జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. జగ్జీవన్ రామ్ సేవలు దేశానీ కిఆదర్శం అని జిల్లా కలెక్టర్ తోటి పాటు పలువురు తమ ప్రసంగాల్లో అన్నారుఈ కార్యక్రమంలో డిఎస్సిడివో రాజేశ్వర్, డిఆర్ఓ భుజంగరావ్, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పోట్ట వారి వివాహ మహోత్సవ వేడుకల్లో పాల్గొన్న- రాగం నాగేందర్ యాదవ్ -బేరి రామచందర్ యాదవ్



పఠాన్ చేరు, ఏప్రిల్ 05 (తరణం ప్రతినిధి):పఠాన్ చేరు నియోజకవర్గంలోని బచ్చుగూడేం గ్రామంలోని శ్రీ పద్మావతి ఫంక్షన్ హాల్ లో పోట్ట లక్ష్మి కీర్తిశేషులు, అనిత – అంభయ్య ల ఏకైక కుమార్తె యోగా శిక్షకురాలు లావణ్యతో పోట్ట పోచయ్య యాదవ్ ల కనిష్ట పుత్రుడు మల్లేష్ యాదవ్ వివాహము, బోడి బాలమణి కీర్తిశేషులు బోడి నీలయ్య యాదవ్ ల ఏకైక పుత్రిక భానుప్రియతో పెళ్లి జరిగింది. ఈ వివాహ మహోత్సవం వేడుకల్లో పాల్గొన్న కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్, బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ పాల్గొని నూతన వధు వరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా బేరి రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ.. నూతన దంపతులు ఇద్దరు సుఖ సంతోషాలతో కలిసిమెలిసి ఆదర్శంగా బతకాలని దీవించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ వీరేశం గౌడ్, అందెల సత్యనారాయణ, గడ్డం రవి యాదవ్, కొయ్యడ లక్ష్మణ్ యాదవ్, అందెల కిషోర్ యాదవ్, బ్యాగరి రాజు, మధు యాదవ్, సురేష్, మహేష్, గణేష్, శివ, అశోక్, రఘు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

# రైతు రుణమాఫీ వెంటనే మాఫీ చేయాలి

## బిజెపి అధ్యక్షురాలు..గోదావరి అంజిరెడ్డి డిమాండ్



పఠాన్ చేరు, ఏప్రిల్ 05 (తరణం ప్రతినిధి):రాష్ట్రంలో అధికారంలో వచ్చిన కాంగ్రెస్ నాలుగు నెలలు అయినా సరే రైతులకు రుణమాఫీ చేయడం లేదని జిల్లా రైతుల పక్షాన ఆమె డిమాండ్ చేసారు. ఈ సందర్భంగా జిల్లా కిషన్ మోర్చా ఆధ్వర్యంలో నిర్వహించిన సత్యాగ్రహ దీక్షలో ఆమె పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీ, జాతీయ ఓబిసి మోర్చా అధ్యక్షులు డాక్టర్ లక్ష్మణ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రేమేందర్ విచ్చేసినారు. ఈ సందర్భంగా గోదావరి అంజిరెడ్డి మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీ అధికారంలో రాకముందు రైతులకు రుణమాఫీ రెండు లక్షల వెంటనే మాఫీ చేస్తామని అదేవిధంగా రైతులకు రైతు బీమా రైతుబంధు పథకాలను అమలు చేస్తామని, ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని వాగ్దానం చేయడం జరిగింది. కానీ ప్రభుత్వం ఏర్పడి నాలుగు నెలలు అవుతున్నా ఇంతవరకు రైతుకు చేసింది ఏమీ లేదని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, కేసీఆర్ పాలన సాగిస్తున్నారని అదేవిధంగా సాగితే రేవంత్ రెడ్డి కూడా కేసీఆర్ గతి పడుతుందని హెచ్చరించారు. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ నుంచి రైతులకు వెంటనే రెండు లక్షల రుణమాఫీ, రైతుబంధు అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జిల్లా ప్రధాన కార్యదర్శిలు, జిల్లా సీనియర్ నాయకులు, మండల అధ్యక్షులు, శక్తి కేంద్ర ఇన్చార్జులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# గోదాం పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్



నిర్మల్ ఏప్రిల్ 5(తరణం బ్యూరో) నిర్మల్ జిల్లా లక్ష్మణ చందా మండలం బోరిగామ లోని గోదాం ను శుక్రవారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ పరిశీలించారు. వెహింగ్ మిషిన్, ఇతర పనులను వెంటనే పూర్తీ చేసి అందుబాటులోకి తీసుకరావాలని అధికారులను ఆదేశించారు. త్వరితగతిన పనులు పూరి చేస్తే రైతా గానికి ఉపయోగపడుతుందని జిల్లా కలెక్టర్ అన్నారు కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, కాంట్రాక్టర్ జగన్మోహన్ రెడ్డి, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఉగాది వేడుకకు సీఎం రేవంత్ రెడ్డి ని ఆహ్వానించినఎన్ఎస్ యుఐ, హెచ్ సి యు విద్యార్థులు



శేరిలింగంపల్లి, ఏప్రిల్ 05 (తరణం ప్రతినిధి):హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ఎన్ఎస్ యుఐ విద్యార్థులు సీఎం రేవంత్ రెడ్డిని మర్యదపూర్వకంగా కలిశారు. ఎన్ఎస్ యుఐ రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ ఆధ్వర్యంలో జూబ్లీహిల్స్ సీఎం నివాసంలో గురువారం కలిసి, హెచ్ సి యు లో నిర్వహించే ఉగాది వేడుకలకు రావాలని ఆహ్వానించారు. అనంతరం వేడుకలకు సంబంధించిన పోస్టర్ ను సీఎం చేతుల మీదుగా ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ యు ఐ, హెచ్ సి యు ఇంచార్జ్ అజయ్, ప్రెసిడెంట్ నేహా జయరాజ్, కోఆర్డినేటర్ పట్లోళ్ల శ్రీరామ్ యాదవ్, షరీఫ్, రచన, సునీల్, తదితరులు పాల్గొన్నారు.

# బడుగు బలహీన వర్గాల పెన్నిధి డా.బాబు జగ్జీవన్ రాం...

## ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్.



ఖానాపూర్ ఏప్రిల్ 5(తరణం బ్యూరో)బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం డా.బాబు జగ్జీవన్ రాం చేసిన కృషి మరువలేనిదని ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. శుక్రవారం ఉట్నూర్ మండల కేంద్రంలో దళిత సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన డా.బాబు జగ్జీవన్ రామ్ 116వ జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. ముందుగా డా. బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని ఎమ్మెల్యే మాట్లాడుతూ. తాడిత, పీడిత, నిమ్న జాతి వర్గాల కోసం అయన చేసిన కృషి ఎనలేనిదని పేర్కొన్నారు.ఉప ప్రధానిగా దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు.అదే బాటలో రాష్ట్ర ప్రభుత్వం దళితుల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేస్తుందని పేర్కొన్నారు. ఆ మహనీయుడి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి ఆత్రం సుగుణ, దళిత సంఘాల నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరాంసాగర్ విద్యుత్ ప్లాంట్ పనితీరు పట్లవిద్యార్థుల క్షేత్రపర్యటన



ఖానాపూర్ ఏప్రిల్ 5(తరణం బ్యూరో) నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలం లోనిమస్కాపూర్ ఉన్నత పాఠశాల విద్యార్థులు శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ సందర్శించి విద్యుత్ ప్లాంట్ పనితీరు పై అవగాహన పెంచుకునేందుకు శుక్రవారం క్షేత్రస్థాయి పర్యటన కోసం వెళ్లారు. ప్రధానమంత్రి స్కూల్స్ ఫర్ రైసింగ్ ఇండియా (పిఎంశ్రీ) పథకం లో విద్యార్థులకు సైన్స్ పై అవగాహన పెంచేందుకు చేసే క్షేత్రస్థాయిలో చేసే పర్యటనలో భాగంగా శ్రీరాంసాగర్ వరదగేట్ల ,విద్యుత్ ప్లాంట్ పనితీరు గురించి విద్యార్థులు పరిశీలించారు. ప్లాంట్ ఇంజినీర్ రామకృష్ణ తో పాటు అసిస్టెంట్లు నాలుగు భూగర్భ టర్బైన్ ల లోకి తీసుకెళ్లి విద్యుత్ ఉత్పాదన ఎలా జరుగుతుంది వివరించారు. ప్లాంట్ లో సాంకేతిక సమస్యలు ఏర్పడితే చేసే మరమ్మతులు, కంప్యూటర్ వింగ్ పనితీరు గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఇర్రి నరేందర్ రెడ్డి,బోనగిరి నరేందర్,తౌంటి శంకర్,కుర్ర శేఖర్,జాడి శ్రీనివాస్,వెన్నం అంజయ్య,కందూరి శ్రీనివాస్,పుప్పాల స్వప్న, నవీన్,రమేష్,గంగాధర్, రజిత పాల్గొన్నారు

06.04_Thur-Tharanam 1-8.qxd 4/5/2024 8:16 PM Page 6



# పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలి

### ఎమ్మెల్యే బొజ్జు సమక్షంలో బారి చేరికలు

ఖానాపూర్( కడెం )ఏప్రిల్ 5(తరణం బ్యూరో) రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీ భారీ మెజార్టీతో గెలిపించాలని ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు జిల్లా ఖానాపూర్ నియోజకవర్గంలోని కడెం మండల కేంద్రంలో భారీ ఎత్తున మాజీ సర్పంచులు ఎంపీటీసీలు బిజెపి టీఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకులు కడెం మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు పార్టీ అధ్యక్షులు అలెగ్జాండర్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే సమక్షంలో చేరారు రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని ఈ సంధర్భంగా ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని హరిత రిసార్ట్ లో కార్యకర్తల సమావేశంలో పాల్గొన్నారు. ముందుగా మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.గ్రామాల్లో అభివృద్ధి జరగాలంటే అది కాంగ్రెస్ పార్టీ వల్లే సాధ్యమవుతుందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి మూడు నెలల గడువులోనే ఆరు గ్యారంటీలలో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,500 రూపాయాలకె గ్యాస్, ఆరోగ్య శ్రీ పథకం కింద 10 లక్షల భీమా, గృహ జ్యోతి పథకం కింద 200 యూనిట్లు ఉచిత కరెంటు పథకాలను ప్రజలకు అందిస్తున్నామని తెలిపారు. త్వరలో మరో రెండు గ్యారంటీలను అమలు చేస్తామన్నారు.కాంగ్రెస్ పార్టీ చెప్పేది చేస్తుందని,చేసేదే చెబుతుందని అన్నారు అనంతరం మాజీ సర్పంచ్లు,ఉప సర్పంచ్లు,





ఎంపీటీసీలు, వందల సంఖ్యలో బీజేపీ,బిఆర్ఎస్, నాయకులు ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికీ కండువా కప్పి పార్టీలో సాధారంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి ఆత్రం సుగుణ, కాంగ్రెస్ పార్టీ మహిళ నాయకులు దుర్గ భవాని తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బాబు జగజీవన్ రామ్ జయంతి వేడుకలు



వికారాబాద్ ఏప్రిల్ 5( తరణం బ్యూరో) సామాజిక, రాజకీయ ఉద్యమాలను ఏక కాలంలో నడిపిన యోధుడు, దళితుల అభ్యున్నతికై కృషి చేసిన ప్రముఖ సంఘసంస్కర్త , రాజకీయ నాయకుడు" డా. బాబు జగ్జీవన్ రామ్" జయంతిని పురస్కరించుకొని వికారాబాద్ జిల్లా శాసనసభాధిపతి స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బాబు జగజీవన్ రామ్ గొప్ప సంఘసంస్కర్త , రాజకీయవేత్త, అని బీహార్ లోని వెనకబడిన వర్గాల నుంచి వచ్చాడు అని అన్నారు. భారత పార్లమెంట్లో 40 ఏళ్ల పాటు వివిధ మంత్రి పదవులు నిర్వహించారు అని ఉప ప్రధానిగా ఉన్నారని అన్నారు. 1935లో అంటరాని వారికి సమానత్వం కోసం అంకితమైన ఆల్ ఇండియా డిప్రెససే క్లాసెస్ లీగ్ అనే సంస్థలో అతను కీలక పాత్రను పోషించాడు అని అన్నారు.1937లో బీహార్ శాసన సభకు ఎన్నికయ్యాడు ఆ తర్వాత గ్రామీణ కార్మిక ఉద్యమాన్ని నిర్వహించాడు అని ఆయన చేసిన సేవలు ఎప్పటికీ మరువలేనివి అని



అన్నాడు. ఇలాంటి మహనీయుల వేడుకలు జరుపుకోవడం ఎంతో సంతోషకరంగా ఉందన్నారు, బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే "డాక్టర్ మెతుకు ఆనంద్" , చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య , బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు. జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాల సమర్పించారు. జిల్లా ఎస్పీ కోటిరెడ్డి పూలమాలతో అలంకరించారు . బీసీ కమిషన్ మెంబర్ శుభప్రదం పటేల్ పూలమాల సమర్పించాడు. అనేక సంఘం నాయకులు కెవిపిఎస్ జిల్లా అధ్యక్షుడు మహిపాల్. ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు పి ఆనంద్. తదితర నాయకులు యువకులు పాల్గొన్నారు.

# బడుగు బలహీన వర్గాలకు స్ఫూర్తిదాయకడు నిలిచిన బాబు జగ్జీవన్ రామ్

### .. ఎంపీ డాక్టర్ భీశెట్టి వెంకట సత్యవతి



(అనకాపల్లి. ఏప్రియల్ 05, తరణం ప్రతినిధి) స్థానిక గవరపాలెం అరుంధతి నగర్ నందు జరిగిన బాబు జగ్జీవన్ రామ్ గారి జయంతి వేడుకలో అనకాపల్లి వైస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మలసాల భరత్,పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ భీశెట్టి వెంకట సత్యవతమ్మ పాల్గొన్నారు,ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ మన దేశం లో వెనకబడిన రాష్ట్రమైన బీహార్ లో జన్మించి దేశానికీ సేవ చేయాలనే ఉదేశ్యం తో రాజకీయం లో వచ్చి కీలక పదవులను చేపట్టి దేశం, ప్రజలు గర్వించదగ్గ విధంగా పరిపాలన చేపట్టి అదేవిధంగా బడుగు బలహీన వర్గాలకు స్ఫూర్తిదాయకంగా నిలిచిన మహనీయుని జన్మదిన సందర్భంగా వారికి వైఎస్ఆర్సిపి పార్టీ నివాళులు అర్పించడం జరిగిందిని తెలిపారు.అనంతరం గౌరవ అనకాపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి మలసాల భరత్,ఎంపీ సత్యవతమ్మ చేతులు మీదుగా బాబు జగ్జీవన్ రామ్ గారి విగ్రహానికి పూలమాల వేసి అంజలి ఘటించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వార్డ్ కార్పొరేటర్స్ పీలా సౌజన్య రాంబాబు,కొణతాల నీలిమ భాస్కర్,మందపాటి సునీతా జానకి రామరాజు,జాజుల లక్ష్మి ప్రసన్న రమేష్,వై యస్ ఆర్ సి యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాండ్రేగుల యశ్వంత్,అరుంధతి నగర్ నాయకులు పెట్ల నాగేశ్వరరావు,నూకాంబిక దేవస్థాన చైర్మన్ కొణతలా మురళి,భోగలింగేశ్వరా దేవస్థాన చైర్మన్ ఆళ్ల నాగేశ్వరావు,మాజీ కౌన్సిలర్ దాడి నారాయణ రావు, వైఎస్ఆర్సిపి యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి పలక రవి,అనకాపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ గొల్లవిల్లి శ్రీనివాస్ రావు,అనకాపల్లి వైస్సార్సీపీ యూత్ ప్రెసిడెంట్ వేగి త్రినాధ్,ఉమా,ఉగ్గిన అప్పారావుమరియు వైస్సార్సీపీ ముఖ్య నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# భరతమాత ముద్దుబిడ్డ బాబు జగ్జీవన్ రామ్

### -యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలెం మహేష్ బాబు ఉద్ఘాటన.

కడప ఏప్రిల్ 5 (తరణం విలేకరి)వలసవాదము, సామ్రాజ్యవాదము,బ్రిటిష్ ప్రభుత్వ నియంతృత్వ పరిపాలనకు వ్యతిరేకంగా భారతదేశంలో జరిగిన స్వాతంత్రోద్యమానికి దిక్సూచిగా వ్యవహరించిన వ్యక్తి బాబు జగ్జీవన్ రామ్ అని యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలెం మహేష్ బాబు తెలిపారు.బాబు జగ్జీవన్ రామ్ 117వ జయంతిని పురస్కరించుకొని కడప యుటిఎఫ్ భవన్ నందు జరిగిన జయంతి కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్యానికి పూర్వము,స్వాతంత్ర అనంతరము బాబు జగ్జీవన్ రామ్ తనదైన శైలిలో దేశపునర్నిర్మాణానికి కృషి చేశారని, సుదీర్ఘకాలం కేంద్ర మంత్రిగా పనిచేసి ముఖ్యంగా కార్మిక మంత్రిగా దేశంలోని కార్మికుల సంక్షేమానికి ఎంతో కృషి చేశారని తెలిపారు. విస్తృతమైన అధ్యయనం,గొప్ప మేధాశక్తి,స్థిరమైన సంకల్పబలం, నిత్య కృషివలత్వం, ఆత్మవిశ్వాసం, సేవా నిరతి, కార్య నిర్వహణ దక్షత మొదలైన సుగుణాలతో దేశ అభివృద్ధికి తన వంతు కృషి చేశారని తెలిపారు.అంటరానితనం అస్పృశ్యతను చిన్నతనం నుండే అనుభవించిన బాబు జగ్జీవన్ రామ్ దానిని రూపుమాపడానికి ఎంతో కృషి చేశారన్నారు. ఇలాంటి ఆదర్శ నేత ఆశయాలకు అనుగుణంగా నేటి




పాలకులు ముందుకు నడిస్తేనే ఉజ్వల భారత్ ఆవిష్కృతమవుతుందని అప్పుడే ఆ మహాశయునికి అసలైన నివాళి అర్పించిన వారమవుతామని తెలిపారు.కార్యక్రమంలో జిల్లా ట్రెజరర్ నరసింహారావు జిల్లా కార్యదర్శి సివి రమణ ఆడిట్ కమిటీ కన్వీనర్ ప్రభాకర్ నాయకులు బత్తుల చంద్రశేఖర్,గాజులపల్లి గోపీనాథ్,కిరణ్ కుమార్, మజ్జారి చెన్నకేశవులు, కొండయ్య,ఎల్లయ్య, సిద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

# బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పులా మలవేసి నివాళులు అర్పించిన

### కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి..జగదీశ్వర్ గౌడ్



శేరిలింగంపల్లి, ఏప్రిల్ 05 (తరణం ప్రతినిధి):శేరిలింగంపల్లి నియోజకవర్గం సంఘ సంస్కర్తగా, స్వాతంత్ర్య సమరయోధుడిగా, తన పరిపాలన దక్షతతో అఖండ భారతావనికి విశేష సేవలందించిన భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని ఆర్.పి కాలనీలో డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్, డాక్టర్.బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాల వేసి ఘన నివాళులు అర్పించిన శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్. ఈ కార్యక్రమంలో నల్ల సంజీవరెడ్డి, బాలింగ్ యదగౌడ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కాలనీ వాసులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# బాబు జగ్జీవన్ రామ్ చిరస్మరణీయుడు టిఆర్ఎస్ పార్టీ నివాళి



ఖానాపూర్ ఏప్రిల్ 5(తరణం బ్యూరో) భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ నిర్మల్ జిల్లా ఖానాపూర్ నియోజకవర్గ టిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ జాన్సన్ నాయక్ అన్నారు ఈ సందర్భంగా తన కార్యాలయంలో జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు రాజ గంగన్న రామ నాయక్ కొక్కుల ప్రదీప్ గౌరీకర్ రాజు తదితరులు పాల్గొన్నారు

# సగరులను బీసీ 'ఎ' లోకి మార్చాలని మంత్రి శ్రీదర్ బాబుకు

### సగర సంఘం వినతి





శేరిలింగంపల్లి, ఏప్రిల్ 05 (తరణం ప్రతినిధి):హైదరాబాద్ తెలంగాణ రాష్ట్రంలో సగరులను బీసీ 'డీ' నుంచి 'ఏ'లోకి మార్చాలని కోరుతూ మంత్రి, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల కమిటీ చైర్మన్ దుద్దిల్ల శ్రీధర్ బాబుకు తెలంగాణ సగర సంఘం రాష్ట్ర కమిటీ వినతి పత్రాన్ని అందజేసింది. శుక్రవారం తుక్కుగూడలో సగర సంఘం అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర ఆధ్వర్యంలో రాష్ట్ర నాయకులు మంత్రిని కలిసి ఎన్నికల మేనిఫెస్టోలో సగరులను బీసీ 'డీ' నుంచి 'ఏ'లోకి మార్చే అంశాన్ని పొందుపరచాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంఘం గౌరవ సలహాదారులు కేపీ రామ్ సగర, గ్రేటర్ హైదరాబాద్ గౌరవాధ్యక్షులు అక్కని వెంకటస్వామి సగర, రాష్ట్ర ఉపాధ్యక్షులు చిలుక శ్రీనివాస్ సగర, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సంగిశెట్టి గంగాధర్ సగర, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బంగారి ఆంజనేయులు సగర, గ్రేటర్ సంయుక్త కార్యదర్శి నాగరాల రామకృష్ణ సగర, తదితరులు పాల్గొన్నారు.

# చాపాడు పరిధిలో కేంద్ర సాయుధ బలగాలతో పోలీసుల కవాతు

కడప ఏప్రిల్ 5 (తరణం విలేకరి)జిల్లా ఎస్ .పి.సిద్దార్థ్ కౌశల్ ఆదేశాల మేరకు మైదుకూరు రూరల్ చాపాడు పరిధిలో క్రిటికల్ గ్రామాలలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఖాదర్ పల్లి, కేతవరం, విశ్వనాధ పురం, నెరవాడ గ్రామాలలో మైదుకూరు రూరల్ సి.ఐ శ్రీనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో చాపాడు ఎస్.ఐ కొండారెడ్డి, పోలీస్, సి ఆర్ పి ఎఫ్ బలగాలతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ప్రశాంత వాతావరణంలో సార్వత్రిక ఎన్నికలు నిర్వహించడమే లక్ష్యంగా పోలీసులు సంకల్పించారు. ప్రజల్లో ఉన్న భయాందోళనను పోగొట్టి, రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేలా ప్రశాంత వాతావరణం కల్పించడమే పోలీసుల ధ్యేయమని ప్రజల్లో భరోసా కల్పించారు.

# భారత మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



(విశాఖపట్నం. ఏప్రియల్ 05, తరణం ప్రతినిధి)బాబూ జగ్జీవన్ రామ్ గొ ప్ప రాజకీయ వేత్తగా సామాజిక సమానత్వం కోసం జీవిత కాలం పోరాడారని ఆంధ్ర విశ్వకళాపరిషత్ ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ ప్రొఫెసర్ సర్వసిద్ధి హరనాథ్ కొనియాడారు. అనేక పదవులను చేపట్టి తనదైన ముద్రను వేశారని, జగ్జీవన్‌రాం జీవిత పర్యంతం బడుగు వర్గాల అభ్యున్నతికై కృషి చేశారని తెలిపారు.దేశ రక్షణ మంత్రిగా బాబూ జగ్జీవన్ రాం వేసిన బాటలు దేశాన్ని సురక్షితంగా ఉంచాయని ఆయన జీవితమంతా దేశం కోసం త్యాగం చేసి, బడుగు బలహీన వర్గాల కోసం ఎంతో కృషి చేశారని పేర్కొన్నారు డాక్టర్ బి ఎస్ కృష్ణ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ పోల ఉమామహేశ్వరరావు అన్నారు.దేశంలో హరిత విప్లవం విజయవంతం చేయడంలో జగ్జీవన్ రామ్ కీలకపాత్ర పోషించారు. అలాగే జనతా పార్టీ ప్రభుత్వంలో 1977 నుంచి 1979 వరకు ఉప ప్రధానమంత్రిగా పనిచేశారని జిల్లా జాతీయ సేవా పథకం అధికారి యుపిఎస్ భాగ్యలక్ష్మి కొనియాడారు. అంతరం బాబు జగ్జీవన్ రాం చిత్రపటానికి పూలమాలలతో నివాళులు అర్పించారు.

# బాబు జగ్జీవన్ రామ్ 116వ జయంతి వేడుకల్లో పాల్గొన్న బుద్ధ నాగ జగదీష్

(అనకాపల్లి ఏప్రియల్ 05, తరణం ప్రతినిధి)బాబు జగ్జీవన్ రామ్ 116వ జయంతి పురస్కరించుకొని ఈరోజు ఉదయం అరుంధతి నగర్ లో ఉన్న జగ్జీవన్ రామ్ విగ్రహానికి తెలుగుదేశం పార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు మాజీ శాసనమండలి సభ్యులు బుద్ధ నాగ జగదీశ్వరరావు పట్టణ శాఖ అధ్యక్షులు డాక్టర్ కేకేవిఏ నారాయణరావు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం నాగ జగదీష్ మాట్లాడుతూ జగ్జీవన్ రామ్ స్వతంత్ర సమరయోధుడు, సంఘసంస్కర్త, రాజకీయవేత్త భారతదేశ 4 వ ఉప ప్రధాని వెనుకబడి వర్గాల నుండి వచ్చి అందరి మన్నలు పొందారని 40 సంవత్సరాలు పాటు వివిధ మంత్రి పదవులు అలంకరించారని అంటరాని వారికి సమసమానత్వం కోసం అంకితమైన ఆల్ ఇండియా డిప్రెసెడ్ క్లాసెస్ లీగ్ అనే సంస్థను స్థాపించి వారి హక్కుల కోసం పోరాడారని, తరువాత కాలంలో గ్రామీణ కార్మిక ఉద్యమాన్ని నిర్వహించరని, అటువంటి మహనీయుని ఆశయ సాధన కోసం మనమందరం పనిచేసే యువతకు ఆదర్శంగా ఉండాలని నాగ జగదీష్ అన్నారు. ఈ కార్యక్రమంలో కొణతాల సంతోష్ అప్పారావు నాయుడు కొణతాల అప్పలరాజు బొడ్డేడ మురళి బుద్ధ శ్రీనివాసరావు మల్ల గణేష్ దొడ్డి జగదీష్ సాలాపు నాయుడు కాండ్రేగుల సత్యనారాయణ కాండ్రేగుల ఉమా దాడి వేణు విల్లూరి సత్తిబాబు దొడ్డి జగదీష్ విల్లూరి రమణబాబు మల్ల రామకృష్ణ పేట్ల సత్యనారాయణ



పెట్ల పరదేశి నాయుడు పెట్ల శ్రీను పలివెల రవి బుద్ధ లక్ష్మీ అప్పారావు పెట్ల నాగేశ్వరరావు కొల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.

# బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ పథకాలను అర్హులందరికీ అమలు చేసి తీరుతాం

**:బొడ్డేడ మురళి**

(అనకాపల్లి. ఏప్రియల్ 05, తరణం ప్రతినిధి)స్థానిక జీవీఎంసీ 80వ వార్డు పాత (23వ వార్డు) లో జిల్లా తెలుగు యువత అధికార ప్రతినిధి బొడ్డేడ మురళి ఆధ్వర్యంలో పల్లప వీధి బంగ్లా రోడ్డు, దాడి వారి వీధి, దాసరిగడ్డ రోడ్డు లో ఎన్నికల ప్రచారంలో భాగంగా తెలుగుదేశం పార్టీ వార్డు అధ్యక్షులు బిఎస్ఎంకె జోగినాయుడు బిజెపి పార్లమెంట్ అభ్యర్థి సీఎం రమేష్ తనయుడు రిత్విక్ జనసేన నాయకులు మళ్ళ శ్రీను బిజెపి నాయకులు మారిశెట్టి భాస్కరరావు వర్తక సంఘం ప్రతినిధులు కర్రీ సన్యాసినాయుడు ముఖ్య అతిథిలుగా పాల్గొని ప్రచారం మొదలుపెట్టారు.అనంతరం కొణతాల రామకృష్ణ, సీఎం రమేష్ అత్యధిక మెజార్టీతో గెలిపించడానికి ఎన్నికల ప్రచారం ఇంటింటా తిరిగి విస్తృతంగా ప్రచారం చేశారు.ఈ సందర్భంగా జోగి నాయుడు మాట్లాడుతూ... ఈరోజు ఇంటింటా ప్రచారం చేస్తుంటే మహిళలలో మంచి స్పందన లభించిందని బాబు గారు పవన్ కళ్యాణ్ మోడీ ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలు ప్రజల్లో బలంగా చేరుకున్నాయని అందులో భాగంగానే ప్రతి ఇంటికి కరపత్రం పంచుతూ తెలుగుదేశం పార్టీ జనసేన బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత సూపర్ సిక్స్ బాబు షూరిటీ – భవిష్యత్ గ్యారెంటీ పథకాలను అమలు చేసే బాధ్యత పూర్తిగా మేము తీసుకుంటామని జోగినాయుడు అన్నారు . రిత్విక్ మాట్లాడుతూ నాన్నగారిని గెలిపిస్తే ఆయన నేను ఎప్పుడూ అనకాపల్లి జిల్లా లో ప్రజలందరికీ అందుబాటులో ఉంటామని ఒక ఓటు ఎంపీ అభ్యర్థి కమలం గుర్తుకి మరొక ఓటు ఓటు ఎమ్మెల్యే అభ్యర్థి గ్లాస్ కు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని రిత్విక్ అన్నారు.మురళి మాట్లాడుతూ ఈరోజు ప్రచారంలో భాగంగా మా వార్డుకు విచ్చేసిన సీఎం రమేష్ తనయుడు రిత్విక్ పాల్గొని ప్రజలతో ఆయన మమేకం అయిపోయారు రేపు మనం అధికారంలోకి వచ్చిన తర్వాత చంద్రబాబు పవన్ కళ్యాణ్ మోడీ ప్రకటించిన సూపర్ సిక్స్ బాబు షూరిటీ – భవిష్యత్ గ్యారెంటీ పథకాలను తూచా తప్పకుండా అమలు చేసే బాధ్యత పూర్తిగా మేము తీసుకుంటామని మురళి అన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు బుద్ధ ఈశ్వరరావు సూరిశెట్టి రాముడు పిళ్ళా కొండయ్య నాయుడు, ఆళ్ల వెంకట్ సూరిశెట్టి



స్వర్ణ శ్రీను కర్రీ శివ సూరిశెట్టి శ్రీనివాసరావు పిలా రాముడు దొడ్డి సూర్య అప్పారావు ఆడారి జగన్నాధరావు సూరిశెట్టి నూకరాజు బుద్ధ జోగి నాయుడు దాడి పరదేశి నాయుడు సూరిశెట్టి నాగు కర్రీ మల్లేశ్వరరావు దూలం రాంప్రసాద్ బొడ్డేడ శ్రీనివాసరావు బివిఎస్ అప్పారావు పైసా మాస్టర్ బుద్ధ మహాలక్ష్మి నాయుడు మళ్ళ సంతోష్ కర్రీ చక్రి విల్లూరి ధర్మరాజు, బుద్ధ లక్ష్మణరావు కర్రీ పరదేశి నాయుడు సేమియా రాము బొడ్డేడ నూకరాజు కర్రీ నూకరాజు విల్లూరి సత్తిబాబు పీలా హరి దొడ్డి జగదీష్ సూరిశెట్టి శివ పెంటకోట మధు కొమ్మనాపల్లి సన్యాసినాయుడు కాండ్రేగుల రమణ అప్పారావు దాడి త్రినాథ్ ముఖేష్ అందే హేమంత్ ఆళ్ల నాగేశ్వరరావు మల్ల శ్రీనివాసరావు దొడ్డి ప్రకాష్ జగదీష్ కౌశిక్ తప్పొలి శంకర్ మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు జనసేన పార్టీ నాయకులు బిజెపి పార్టీ నాయకులు కొణతాల రామకృష్ణ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వీణ విజయ కుమార్ రాజు సేవలు మరువలేనివి

**వై. సుబ్రహ్మణ్యం రాజు**



రాజంపేట.ఏప్రిల్.5 (తరుణం ప్రతినిధి)రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం (ఎస్ టి యు) ఆధ్వర్యంలో రాజంపేట ఎం ఆర్ సి కార్యాలయంలో శుక్రవారం ఉపాధ్యాయ ఉద్యమ నేత దివంగత వీణ విజయ్ కుమార్ రాజు వర్ధంతిని మరియు బడుగు బలహీన వర్గాల నేత బాబు జగ్జీవన్ రామ్ జయంతి కార్యక్రమాలను ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్ టి యు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు వై. సుబ్రహ్మణ్యం రాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీణ విజయ్ కుమార్ రాజు ఎస్టీయూ సంఘాన్ని స్థాపించి ఆ రోజులలో ఉపాధ్యాయుల అనేక సమస్యల పై ఉద్యమించి ఉపాధ్యాయులకు ఎన్నో ప్రయోజనాలను ప్రభుత్వం నుంచి చేకూర్చారన్నారు. పెన్షన్, ఫ్యామిలీ పెన్షన్ సాధించిన ఘనత ఆయనదేనన్నారు. ఆయన ఆశయాలను ఎస్టియు సంఘం ముందుకు తీసుకెళుతుందని అన్నారు.అదేవిధంగా బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషిచేసిన మహనీయుడు బాబు జగ్జీవన్ రామ్ అని కొనియాడారు. ఆయన దేశానికే స్ఫూర్తిదాయక మైన నేత అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యాధికారి రఘునాథం రాజు. ఎస్ టి యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆదినారాయణ రెడ్డి, రీజనల్ కన్వీనర్ నరసింహ, రాష్ట్ర నాయకులు ఓబులేసు మరియు రాజంపేట, పుల్లంపేట, నందలూరు,పెనగలూరు మండలాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పోలీస్ సిబ్బంది , సాయుధ దళాలతో ఫ్లాగ్ మార్చ్

**- జిల్లా ఎస్పీ డి మేరీ ప్రశాంతి**



ఏలూరు ఏప్రిల్ 05 ( తరణం ప్రతినిధి)ఏలూరు జిల్లా ఎస్పీ డి మేరీ ప్రశాంతి , పోలవరం డిఎస్పి ఎన్ సురేష్ కుమార్ రెడ్డి యొక్క ఆదేశాలపై శుక్రవారం నాడు జీలుగుమిల్లి సిఐ క్రాంతి కుమార్ యొక్క ఆధ్వర్యంలో టీ నర్సాపురం ఎస్ఐ దుర్గా మహేశ్వర రావు వారి యొక్క సిబ్బందితో కలిసి టీ నర్సాపురం మండలంలో పలు ప్రాంతాలలో పోలీస్ సిబ్బంది , సాయుధ దళాలతో ఫ్లాగ్ మార్చ్ ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ప్రజలు రానున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల



ప్రవర్తన నియమాలను ప్రతి ఒక్కరూ తూ చా తప్పకుండా పాటించాలని అన్నారు.18 సంవత్సరాలలోపు పిల్లలు రాజకీయ పార్టీల యొక్క ర్యాలీలో గాని ప్రచారంలో గాని పాల్గొనకుండా తల్లిదండ్రులు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.ఎన్నికల నియమ నిబంధనలు అనుసరించి 50 వేల రూపాయల కంటే ఎక్కువ నగదు ప్రయాణ సమయాలలో కలిగి ఉన్న ఎడల దానికి సంబంధించినటువంటి వివరాలను పోలీసు వారికి లేదా తనిఖీ అధికారులకు తెలియజేయాలని లేనియెడల సదరు నగదును తనిఖీ అధికారులు స్వాధీనం చేసుకుంటారని అన్నారు.ఒక పార్టీపై ఉన్న అభిమానంతో వేరే పార్టీపై దుష్ప్రచారం చేయడం , అవమానకరమైనటువంటి పోస్టింగులు , వాల్ పోస్టర్లు , ప్రసంగాలు , చేయరాదని అందులోకి విరుద్ధంగా చేసిన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని టీ నర్సాపురం ఎస్సై హెచ్చరించారు.

# రేపు ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు

**టిడిపి అభ్యర్థి సుగవాసి సుబ్రహ్మణ్యం**



రాజంపేట .ఏప్రిల్. 5 (తరణం ప్రతినిధి) రేపు ఆదివారం ముస్లిం సోదర సోదరీమణులకు ఇఫ్తార్ విందు ఇవడం జరుగుతుందని రాజంపేట తెలుగుదేశం పార్టీ అభ్యర్థి సుగవాసి బాల సుబ్రహ్మణ్యం తెలిపారు. శుక్రవారం రాజంపేట పట్టణంలోని ముస్లింల సోదరులను కలిసిన సుగవాసి బాలసుబ్రమణ్యం.రాజంపేట జామియా మసీదు వద్ద ప్రచారం నిర్వహించి, ఆదివారం 7వ తేదీన ఏబీ చంద్రారెడ్డి గార్డెన్ నందు ఇవ్వనున్న ఇఫ్తార్ విందుకు ముస్లిం సోదరులు ఆహ్వానించారు,కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ ప్రధానకార్యదర్శి అబూబకర్ మండెం,పార్టీ సీనియర్ నాయకులు షేక్ జాఫర్ అలీ,షేక్ షాహిద్, పీరూసాహెబ్,షేక్ మౌలానా,కరీముల్లా మండెం,జనసేన నాయకుడు అబ్దుల్ లతీఫ్,అబ్దుల్ అజీజ్, జాబిర్, తెలుగుదేశం కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

# వైసీపీ తోనే నడుస్తాం జగనన్నను ముఖ్యమంత్రిగా నిలుపుతాం

**సాయినాథ్ శర్మ అభిమానులు టీడీపీ నుంచి వైసీపీ లోకి 50 కుటుంబాలు**

**వీ ఎన్ పల్లె లో వైసీపీ హవా.**

కమలాపురం, ఏప్రిల్ 5 (తరణం విలేకరి)కమలాపురం నియోజకవర్గం వీరపునాయన పల్లి మండలం మర్రిపల్లి, ఓబులరెడ్డిపల్లి గ్రామాలలో 50 కుటుంబాలు శుక్రవారం తెలుగుదేశం పార్టీని వీడి వైసీపీ పార్టీలో చేరారు. కమలాపురం నియోజకవర్గ ప్రజా నాయకుడు కాశీభట్ల సత్య సాయినాథ్ శర్మ ఆధ్వర్యంలో ఆయన అభిమానులు తెలుగుదేశం కు రాజీనామా చేసి వైసీపీ పార్టీలో చేరారు. మర్రిపల్లి గ్రామంలో వరికూటి సుధాకర్ రెడ్డి ఆధ్వర్యం లో 20 కుటుంబాలు ఒబులరెడ్డి పల్లె లో నూకనబోయిన శ్రీరామ్ ఆధ్వర్యంలో 30 కుటుంబాలు సాయినాథ్ శర్మ సమక్షంలో వైసీపీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా సాయినాథ్ శర్మ మాట్లాడుతూ కడప ఎంపీగా అవినాష్ రెడ్డిని కమలాపురం శాసనసభ్యుడిగా పోచంరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి రాబోయే ఎన్నికలలో అఖండ మెజారిటీతో గెలిపించడానికి ప్రతి కార్యకర్త చిత్తశుద్ధితో కృషి చేయాలని కోరారు. తెలుగుదేశం పార్టీలో కార్యకర్తలకు నాయకులకు విలువలేదని కార్యకర్తల సేవలను వాడుకొని కరివేపాకు వలె వదిలేయడం తెలుగుదేశం నాయకులకు వెన్నతో పెట్టిన విద్య అన్నారు. చంద్రబాబు నాయుడు మోసపూరిత మాటలను ప్రజలు నమ్మవద్దని రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించడానికి చంద్రబాబు కుట్రపూరిత కూటమి ఏర్పాటు చేసారన్నారు. రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి సీఎం అయితే

ఉజ్వల భవిష్యత్తు ప్రతి కుటుంబానికి ఉంటుందన్నారు. ప్రజా సమస్యల పట్ల ఈ దేశంలో జగన్మోహన్ రెడ్డికి ఉన్నంత శ్రద్ధ మరే ముఖ్యమంత్రికి లేదన్నారు. పేద ప్రజల సంక్షేమం కోసం. పనిచేస్తున్న ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి మనం కలిసికట్టుగా పనిచేసి మరలా ఎన్నికల్లో గెలిపించి మరో 20 ఏళ్ల పాటు రాష్ట్రానికి తిరుగులేని ముఖ్యమంత్రిగా నిలపాల్సిన బాధ్యత మనందరి పై ఉందన్నారు. మండల వైసీపీ కన్వీనర్ రఘునాథ్ రెడ్డి, సంగమేశ్వర స్వామి ఆలయ చైర్మన్ శివ ఆంజనేయులు రెడ్డి, మాజీ సర్పంచ్ సాంబశివరెడ్డి, మిట్టపల్లి మాజీ సర్పంచ్ ప్రతాప్, పాలగిరి శ్రీనివాసులు గోపాల్ రెడ్డి రవి,నారాయణ ,పాలగిరి రాజశేఖర్ రెడ్డి అడవిచేర్లోపల్లి సర్పంచ్ చిన్న నారాయణరెడ్డి యువనాయకుడు కృష్ణారెడ్డి ఒబులరెడ్డి పల్లె , శ్రీరామ్ రాజమ్మ రవీంద్ర రవి ,శంకర్ బ్రహ్మయ్య ,నాగార్జున లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు

# డా. బాబు జగ్జీవన్ రామ్ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయం

### .....జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్

రాయచోటి ఏప్రిల్ 05( తరణం బ్యూరో ) స్వాతంత్ర్య సమరయోధుడు, భారత మాజీ ఉప ప్రధాన మంత్రి, డా. బాబు జగ్జీవన్ రామ్ దేశానికి చేసిన సేవలు సురేష్ చిరస్మరణీయమని, జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ పేర్కొన్నారు. శుక్రవారం రాయచోటి కలెక్టరేట్ లో నిర్వహించిన డా. బాబు జగ్జీవన్ రామ్ 117వ జయంతి ఉత్సవాల సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి జిల్లా కలెక్టర్ ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... దేశానికి బాబు జగ్జీవన్ రామ్ మహెూన్నతమైన సేవ చేశారన్నారు. బాబు జగ్జీవన్ రామ్ 05-04-1908లో జన్మించి 06-07-1986లో మరణించారన్నారు. బాబు జగ్జీవన్ రామ్ కేంద్ర కేబినెట్ మంత్రిగా, పార్లమెంట్ సభ్యుడిగా దేశానికి ఎంతో సేవ చేశారని, ప్రజాస్వామ్యాన్ని కాపాడితే ఆయనకి గౌరవం ఇచ్చినట్లు అవుతుందని, వారి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. బాబు జగ్జీవన్ రామ్ అణగారిన కులాల వారికి రాజ్యాంగం కల్పించిన హక్కులను పూర్తి స్థాయిలో అందేవిధంగా జీవితాంతం కృషి చేసిన మహెూన్నత వ్యక్తి అన్నారు. 1971లో భారతదేశానికి మరియు పాకిస్తాన్ కి మధ్య జరిగిన యుద్ధ సమయంలో బాబు జగ్జీవన్ రామ్ రక్షణ శాఖ మంత్రిగా పనిచేసినప్పుడు దేశ ప్రజలలో స్ఫూర్తిని నింపారన్నారు. దేశం పట్ల అదే స్ఫూర్తిని జిల్లా ప్రజలందరూ




కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ సత్యనారాయణ, జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి జాకీర్ హుస్సేన్ మరియు వారి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సమతావాదికి మమతల నీరాజనాలు..!

### -డా. జగ్జీవన్ రామ్ 117వ జయంతి సభలో జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు



కడప, ఏప్రిల్ 05( తరణం బ్యూరో) దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడుతూనే, మరోవైపు సామాజిక వివక్షతను జయించిన సామాజిక విప్లవ యోధుడు డా.బాబు జగ్జీవన్ రామ్ అని.. ఆయనకు దేశం యావత్తు మమతల నీరాజనాలు అర్పిస్తోందని.. జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు కొనియాడారు.శుక్రవారం కలెక్టరేట్ లోని స్పందన హాలులో.. సమతావాది, మానవతావాది, సుపరిపాలనాధ్యక్షులు డా. బాబూ జగ్జీవన్ రామ్ 117వ జయంతి వేడుకలు సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా రెవెన్యూ అధికారి గంగాధర్ గౌడ్ అధ్యక్షతన ఎన్నికల మోడల్ కోడ్ నిబంధనల మేరకు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా.. జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు తోపాటు.. జేసీ గణేష్ కుమార్, కడప నగర కమీషనర్ జి.ఎస్.ఎస్..ప్రవీణ్ చంద్, సాంఘిక సంక్షేమ శాఖ డీడీ సరస్వతిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు మాట్లాడుతూ... ఈ రోజు మనం స్వేచ్ఛా వాతావరణంలో నిర్భయంగా ఇలా ఉత్సవ కార్యక్రమాలు నిర్వహించుకుంటున్నాం అంటే.. ఆదర్శనీయులు.. డా. బాబు జగ్జీవన్ రామ్ లాంటి మహనీయుల కృషి ఫలితమే అని గుర్తు చేశారు. స్వాతంత్యం కోసం, అణగారిన వర్గాల హక్కుల కోసం అలుపెరగని సమరం సాగించిన రాజకీయ, సామాజిక విప్లవ యోధుడు బాబూ జగ్జీవన్ రామ్ అన్నారు. ఆ నాడు.. ఆయన కష్టపడి చదవడం వల్లనే ప్రపంచ స్థాయిలో గుర్తింపు పొంది అందరికీ స్ఫూర్తిదాయకంగా నిలిచారన్నారు. సమాజంలో శాంతియుత వాతావరణం నెలకొల్పడం, వివక్షతను నిర్మూలించడంలో ఆయన చేసిన కృషికి గుర్తుగా ఆయన జన్మదినాన్ని భారత ప్రభుత్వం "సమతా దివస్" గా పరిగణించడం జరిగిందన్నారు. బాబు జగ్జీవన్ రామ్ గారి ఆశయ స్ఫూర్తితో.. జిల్లాలో సుస్థిర అభివృద్ధి కోసం.. అధికారులు పాటుపడాలని సూచించారు. అలాగే ప్రతీ విద్యార్థి, ప్రతి ఉద్యోగీ.. నిత్య విద్యార్థి అన్న విషయాన్ని గుర్తు చేస్తూ ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో మెలగాలన్నారు. పనిలో నిబత్తత, కష్టపడి పనిచేసే నైజాన్ని అలవర్చుకోవాలన్నారు. విద్యతోనే విలువలతో కూడిన జీవితం లభిస్తుందని, ఉన్నత పదవులు వరిస్తాయని విద్యార్థులకు జిల్లా కలెక్టర్ హితబోధ చేశారు. జేసీ గణేష్ కుమార్ మాట్లాడుతూ... పట్టుదల, ఆశయ సాధనకు నిలువెత్తు నిదర్శనం.. డా. బాబు జగ్జీవన్ రామ్ అని అభివర్ణించారు. విలువలతో కూడిన ఆయన జీవితం మన అందరికీ ఆదర్శనీయం అని.. ఆయన అడుగు జాడల్లో నేటి యువత నడవాలని కోరారు. సమాజంలో పేరుకుపోయిన వివక్షను ఎదుర్కొంటూ.. అనేక ఉన్నత స్థాయి పదవులను అధిరోహించి ఉజ్వల తారగా ఎదిగిన మహనీయులు డా. జగ్జీవన్ రాం అన్నారు. అభివృద్ధికి వేసే మార్గంలో ఎదురైన ఎన్నో అవమానాలు, ఆటంకాలను విజయాలుగా మలుచుకున్న నిజమైన దేశ నాయకుడు బాబూ జగ్జీవన్ రామ్ అని కొనియాడారు. అణగారిన సమాజంలో అందరూ సమానం, అందరికీ సమాన అవకాశాలు కల్పన కోసం పోరాడిన స్వాతంత్ర్య సమరయోధుడు, క్విట్ ఇండియా ఉద్యమంలో కారాగార శిక్షను అనుభవించిన నాయకుడు జగ్జీవన్ రామ్ అన్నారు. జిల్లా రెవెన్యూ అధికారి గంగాధర్ గౌడ్ మాట్లాడుతూ.. యావత్ భారతావనికే ఆదర్శప్రాయుడు డా. బాబూ జగ్జీవన్ రామ్ అన్నారు. ప్రతి ఒక్కరూ.. అణగారిన అన్న ఆలోచనను.. పక్కన పెట్టి.. గొప్ప ఆలోచనతో కష్టపడి ముందుకెళితేనే.. ఉన్నత స్థానంలోకి అడుగిడతాం.. అన్న నిజాన్ని గుర్తెరగాలని విజ్ఞప్తి చేశారు. దళితుల హక్కులను రాజ్యాంగంలో అంబేద్కర్ పొందుపరిస్తే వాటిని చట్ట రూపంలో అమలు చేయడానికి జగ్జీవన్ రామ్ చేసిన కృషి ఎప్పటికీ మరిచిపోలేనిదన్నారు. భారత ఉపప్రధాని స్థాయికి ఎదిగారంటే.. ఆయన అకుంఠిత దీక్ష, పట్టుదల, క్రమశిక్షణకు నిదర్శనం అని చెప్పవచ్చన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగించుకుని ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు.ఈ కార్యక్రమంలో ముందుగా ముఖ్య అతిధులు జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం.. డా.బాబూ జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం జిల్లాకు చెందిన పలువురు దళిత సంఘాల నేతలు.. బాబు జగ్జీవన్ రామ్ సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఎస్సి, మైనార్టీ కార్పొరేషన్ల ఈడీ డా. వి. బ్రహ్మయ్య, డిఆర్డీఏ పీడి ఆనంద్ నాయక్, డిపివో ప్రభాకర్ రెడ్డి, ఆర్ అండ్ బి, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈలు మహేశ్వర్ రెడ్డి, వీరన్న, ఫిషరీస్ డీడీ శాంతి, విద్య, సాంఘిక సంక్షేమ శాఖా అధికారులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పరిష్కార కమిటీ విచారణతో.. సీజర్ నగదు/వస్తువుల విడుదలకు సులభతరం..!!

### -జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు
### -కలెక్టరేట్ విసి హాలులో ప్రతిరోజూ ఉ. 11 గంటలకు కమిటీ హాజరు

కడప, ఏప్రిల్ 5 ( తరణం బ్యూరో )సార్వత్రిక ఎన్నికల కోడ్ నేపథ్యంలో స్వాధీనం చేసుకున్న నగదు/వస్తువులను సులభంగా విడుదల చేసేందుకు జిల్లా స్థాయి అధికారులైన ముగ్గురు సభ్యులతో కూడిన సీజర్స్ పరిష్కార కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు ఒక ప్రకటనలో తెలిపారు.సార్వత్రిక ఎన్నికలు 2024 కోడ్ అమలు నేపథ్యంలో.. జిల్లా వ్యాప్తంగా ఎఫ్.ఎస్.టి., ఎస్.ఎస్.టి., పోలీసు ఎన్ఫోర్స్మెంట్ టీమ్స్ తనిఖీల ద్వారా జప్తు చేయబడిన ప్రతి కేసును సీజర్స్ పరిష్కార కమిటీ సభ్యులు స్వయంగా పరిశీలించడం జరుగుతుంది. కలెక్టరేట్ లోని విసి హాలులో ప్రతిరోజూ ఉదయం 11 గంటలకు సీజర్స్ పరిష్కార కమిటీ సభ్యులు హాజరవుతారు. తగిన ఆధారాలతో వచ్చిన సీజర్స్ కు సంబంధించిన వారితో నేరుగా విచారించడం జరుగుతుంది. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థితో గానీ, రాజకీయ పార్టీతో గానీ, ఎన్నికల ప్రచారంతో గానీ ఎలాంటి సంబంధం లేకుండా జప్తు చేయబడి.. ఎఫ్.ఐ.ఆర్./ఫిర్యాదు దాఖలు చేయబడినటువంటి వాటిపై.. స్టాండర్డ్ ఆపరేటింగ్ సిస్టమ్ ప్రకారం కమిటీ విచారిస్తుంది. సంబందిత ఆధారాలను పరిశీలన, విచారణ, నిజనిర్ధారణ అనంతరం సీజర్ చేయదగినది కాదని...




కేసును/ స్వాధీనం చేసుకున్న నగదును సంబందిత వ్యక్తులకు విడుదల చేయడానికి కమిటీ తక్షణమే చర్యలు తీసుకుంటుందని అన్నారు .జిల్లా సీజర్స్ పరిష్కార కమిటీ సభ్యులు..1) అసిస్టెంట్ డైరెక్టర్, హ్యాండ్లూమ్స్ %ఽ% టెక్స్టైల్స్, కడప/ నోడల్ ఆఫీసర్, ఎక్స్పెండిచర్ మానిటరింగ్ కన్వీనర్2) ప్రాజెక్ట్ డైరెక్టర్, డిఆర్డీఏ, కడప.3) డిప్యూటీ డైరెక్టర్, జిల్లా ఖజానా, కడప అని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

# రైల్వేకోడూరులో బత్యాలకు మద్దతు ర్యాలీ విజయవంతం

### బ్రహ్మరథం పట్టిన పార్టీ శ్రేణులు ప్రజలు
### మంగళ హారతులు , నీరాజనాలు పలికిన మహిళలు
### బత్యాలకే టిక్కెట్ ఇవ్వాలని నినాదాలు



రాజంపేట/రైల్వే కోడూరు .ఏప్రిల్ .5 (తరణం ప్రతినిధి)తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు బత్యాలకు రాజంపేట టిడిపి టికెట్ కేటాయించకుండా రాయచోటి వాసి అయినటువంటి సుగవాసి బాలసుబ్రమణ్యం కు టికెట్ ఇవ్వడాన్ని వ్యతిరేకిస్తూ శుక్రవారం రైల్వేకోడూరులో టిడిపి శ్రేణులు, బత్యాల వర్గీయులు ఐకమత్యంగా బత్యాలకు మద్దతు తెలుపుతూ చేపట్టిన ర్యాలీకి రైల్వేకోడూరు నియోజకవర్గంలోని రైల్వేకోడూరు, చిట్వేలి, పుల్లంపేట, ఓబులవారిపల్లి, పెనగలూరు మండలాలకు చెందిన ప్రజలు, టిడిపి శ్రేణులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి బ్రహ్మరథం పట్టారు.ముఖ్యంగా మహిళలు బత్యాలకు అడుగడుగున మంగళహారతులు పడుతూ నీరాజనాలు పలికారు. మరికొందరు అడుగడుగున క్రేన్ల సహాయంతో గజమాలలు వేస్తూ స్వాగతం పలికారు.టిడిపి శ్రేణులు కార్యకర్తల అభిమానులు జై బిసిఆర్, జై జై బీసిఆర్, బత్యాలముద్దు.. సుగవాసి వద్దు అంటూ ముక్తకంఠంతో నినాదాలు చేశారు.ఈ ర్యాలీకి వేలల్లో ప్రజలు స్వచ్ఛందంగా తరలి రావడంతో రైల్వేకోడూరు పట్టణంలో రాకపోకలు స్తంభించాయి. ఒక దశలో పోలీసులు కూడా జనాలను కంట్రోల్ చేయలేకపోయారు. దీంతో బత్యాల వర్గీయులు టిడిపి శ్రేణులు బృందాలుగా విడిపోయి ట్రాఫిక్ ను క్లియర్ చేశారు.ముందుగా ఉదయం 9:30 గంటలకు శాంతినగర్ వద్ద ఉన్న శ్రీ వెంకయ్య స్వామి దేవాలయంలో, గంగమ్మ తల్లి దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రారంభమైన ర్యాలీ టోల్గేట్ మీదుగా పట్టణ ప్రధాన రహదారుల్లో కొనసాగుతూ మధ్యాహ్నం 12 గంటల సమయానికి లక్ష్మీ ప్యారడైజ్ కు చేరుకుంది. సుమారు మూడు గంటల పాటు కొనసాగిన ర్యాలీలో రైల్వే కోడూరు నియోజకవర్గంలోని టిడిపి శ్రేణులు, బత్యాల వర్గీయుల తోపాటు మహిళలు యువకులు, వృద్ధులు అన్ని వర్గాల ప్రజలు ఎండను సైతం లెక్కచేయకుండా ఓపిగ్గా ర్యాలీలో పాల్గొని మారాలి మారాలి బాబు మనసు మారాలి ఇవ్వాలి ఇవ్వాలి రాజంపేట టికెట్టు బత్యాలకే ఇవ్వాలి సుగవాసి వద్దు అంటూ చేసిన నినాదాలతో రైల్వేకోడూరు పట్టణం దద్దరిల్లింది.ర్యాలీకి అంచనా కంటే ఎక్కువగా ప్రజలు కదం తొక్కడంతో వైసిపి నేతలు సైతం నోరు వెళ్ళబెట్టుకున్నారు. దీంతో రైల్వేకోడూరులో ఏ నోట విన్నా బత్యాల ర్యాలీ మాటే.. ఇక బత్యాలకు తిరుగు లేదని చంద్రబాబు ఆలస్యం చేయకుండా వెంటనే సుగవాసికి నచ్చజెప్పి బత్యాలకు టికెట్ ఖరారు చేయాలని లేకుంటే రాజంపేటలో టిడిపి ఓటమి చవిచూస్తుందని నియోజవర్గంలోని అన్ని వర్గాలకు చెందిన పార్టీ శ్రేణులు ప్రజలు ముక్తకంఠంతో తెలిపారు.

రాజంపేటలో ఏ పార్టీ అభ్యర్థి విజయం సాధిస్తారో ఆ పార్టీనే అధికారంలోకి వస్తుందని గత కొన్ని సంవత్సరాలుగా ఒక సెంటిమెంటు ఉందని తెలిపారు. ర్యాలీలో పాల్గొన్న వారందరికీ ఒక లారీ నిండా హెరిటేజ్ మజ్జిగ ప్యాకెట్లు, మరొక లారీ నిండా వాటర్ బాటిల్స్ తీసుకొచ్చి అడుగడుగునా పంపిణీ చేశారు. అనంతరం ర్యాలీలో పాల్గొన్న వారందరికీ ప్రత్యేకంగా తయారు చేసిన బిర్యానిలు వడ్డించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, బత్యాల వర్గీయులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సర్వేపల్లి లో సోమిరెడ్డిదే గెలుపు..

### టిడిపిలోకి వైసిపి నాయకులు, కార్యకర్తలు
### స్వాగతం పలికిన
### సర్వేపల్లి అభ్యర్థి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి



నెల్లూరు మార్చి 5(తరణం బ్యూరో )వచ్చే ఎన్నికల్లో టిడిపికి ఓటేసి తనను గెలిపించాలని సర్వేపల్లి ఎమ్మెల్యే అభ్యర్ది సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి తెలిపారు. మనుబోలు మండలంలోని వీరంపల్లి గ్రామంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో అయన పాల్గొన్నారు. ప్రచారంలో భాగంగా గ్రామానికి చెందిన పలువురు వైకాపా నాయకులు, కార్యకర్తలు టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. మనుబోలు మండలంలోని వీరంపల్లి స్థానిక నాయకులు, కార్యకర్తలు, మహిళలు ఆయనను ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన పలువురు వైకాపా నాయకులు, కార్యకర్తలు పార్టీలో 14 కుటుంబాలు,అల్లరెడ్డి రవీంద్ర రెడ్డి, దగ్గవోలు రామిరెడ్డి, దగ్గవోలు నరేంద్ర రెడ్డి, బలగాని శ్రీనివాసరెడ్డి, పలగాని ప్రసాద్ రెడ్డి, పలగాని ధనుంజయ రెడ్డి, దెంతు బోయిరాజు, పెంచలయ్య పాలెపు దయాకర్, తాటిపర్తి మంగయ్య, వీరరాఘవులు, రాగయ్య అల్లికుంట వెంకయ్య, పెల్లూరు సురేష్, అదేవిధంగా చౌటపాలెం గ్రామం కు చెందిన 20 కుటుంబాలు చేరడంతో వారికి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఇంటింటికి వెళ్ళి వచ్చే ఎన్నికల్లో టిడిపిని గెలిపించాలని కోరారు. టిడిపి అధికారంలోకి వస్తే చేపట్టే సంక్షేమ పథకాలకు సంబంధించిన కర పత్రాలను ప్రజలకు అందజేశారు. ఈ సందర్భంగా అభ్యర్ది సోమ్మి రెడ్డి చంద్రమోహన్ రెడ్డి మాట్లాడుతూ... రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలన్నారు. సర్వేపల్లి నుండి పోటీలో ఉన్న తనను ఆదరించి అధిక మెజారిటీ గెలిపించాలని కోరారు.

OWNED, PRINTED AND PUBLISHED BY KANAGUDURU NAGINI, PRINTED AT MARUTHI WEB PRINTERS, DOOR NO. 31/41 DEVUNI KADAPA, PATHAKADAPA, PATHAKADAPA VIL - LAGE, CUDDAPAH MANDAL, Y.S.R / KADAPA DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT 31/41 BRAHMIN STREET, DEVUNI KADAPA, PATHA KADAPA, YSR/KADAPA-516002, DISTRICT KADAPA, ANDHRA PRADESH. EDITOR : N. ANJANEYA REDDY. RNI NO: APTEL/2016/69526, Cell : 7013748049 Email: tharanamkvsm@gmail.com.